## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:37 | శనివారం ఆగస్ట్ 30 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## సీఎంను కలిసిన సందీప్ రెడ్డి వంగా

## పదిలక్షల చెక్కు విరాళంగా అందచేత

హైదరాబాద్,ఆగస్ట్29 :
టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రూ.10 లక్షల విరాళాన్ని సీఎం సహాయనిధికి అందించారు. ఈ సందర్భంగా తన సొంత బ్యానర్ భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా, సందీప్ రెడ్డి వంగా పదిలక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చెక్కుని అందించారు సందీప్ రెడ్డి వంగా. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ఎడతెరుపు లేని భారీ వర్షాల కారణంగా ఎంతోమంది నష్టపోయారు. అందువల్ల దర్శకుడు సందీప్ రెడ్డి ఈ సహాయం అందించినట్లు- సమాచారం.తెలుగులో అర్జున్ రెడ్డి సినిమాతో -టె-ండ్ సెట్ చేశాడు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. టాలీవుడ్ లో హిట్ పడగానే బాలీవుడ్ కి మకాం మార్చి అక్కడ కూడా కబీర్ సింగ్, యానిమాల్ సినిమాలతో హిందీ ప్రేక్షకులను ఫిదా చేశాడు. ఈ క్రమంలోనే ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' అనౌన్స్ చేసి టాక్ అఫ్ ది ఇంటర్నేషనల్ గా మారాడు. స్పిరిట్ విషయానికి వస్తే.. ఇప్పటికే, ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ కూడా కంప్లీట్ చేసుకుంది. త్వరలో షూటింగ్ షురూ కానుంది. ఇందుకు సంబంధించిన సన్నాహాలు చకచకా జరుగుతున్నాయి. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ప్రభాస్ ఫ్యాన్స్. త్వరలోనే షూటింగ్ అప్డేట్ వచ్చే అవకాశం ఉంది.

## సీఎంను కలిసిన ఓవైసీ బ్రదర్స్



హైదరాబాద్,ఆగస్ట్29 :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ,మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ- సభ్యులు శక్రవారం ఆయన నివాసంలో కలిశారు. మిలాదున్ నబీ సందర్భంగా పురాతన మసీదులు, దర్గాలను అలంకరించాలని, ఉచిత్ విద్యుత్ సరఫరా చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 14 న రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలకు అనుమతి ఇవ్వాలని కమిటీ సభ్యులు కోరారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ కు ఏపీలో పుష్కలంగా అవకాశాలు

- వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం
- మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో పెట్టుబడి అవకాశాలు
- విశాఖలో ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ లో సీఎం చంద్రబాబు
- అమరావతిలో చాప్టర్ ఏర్పాటుపై ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటన




ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులను ఈ రంగాల్లో సాధిస్తామని సీఎం పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా సుస్థిరంగా మార్చటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని.. భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తోందని అన్నారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ లో ఏపీ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని అన్నారు.

పేజి 2లో

## రుషికొండ భవనాలను పరిశీలించిన పవన్ కల్యాణ్



విశాఖ: వైకాపా హయాంలో విశాఖ రుషికొండపై నిర్మించిన భవనాలను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఆయన వెంట మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ ఉన్నారు. భవన సముదాయంలో నిర్మాణాలు, సదుపాయాలను పవన్ కల్యాణ్ పరిశీలించారు. సదుపాయాలకు గత ప్రభుత్వం వెచ్చించిన ఖర్చులను మంత్రులు ఆయనకు వివరించారు. భవనాల్లో అత్యాధునిక బెడ్‌రూమ్స్, బాత్‌రూమ్స్ చూసి పవన్ ఆశ్చర్యపోయారు. పాడైపోతున్న వాటికి వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. ఎన్జీటీలో కేసు నడుస్తోందని అధికారులు ఆయనకు వివరించారు.

పేజి 2లో



## హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

### ట్యాంక్‌బండ్‌పై ఆంక్షలు అమలు

హైదరాబాద్,ఆగస్ట్29 :
హైదరాబాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. గణేష్ నిమజ్జనాల సందర్భంగా శుక్రవారం నుంచి సెప్టెంబర్ 5 వరకు ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

2లో..



## సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

### - నూతన జడ్జిలతో ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్

న్యూఢిల్లీ,ఆగస్ట్29 :
జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలు సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రమాణస్వీకారం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ శుక్రవారం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇద్దరు కొత్త జడ్జీల నియామకంతో కోర్టులో పూర్తి స్థాయి జడ్జీల సంఖ్య తిరిగి 34కి చేరుకుంది. 2025 నవంబర్ 23న సిజెఐ బి.ఆర్.గవాయ్ పదవీవిరమణ చేసే వరకు సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ విధులు నిర్వహించనుంది.



## మట్టిగాజులు.. ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు.. డ్రగ్స్ కేసులో సంచలనాలు

హైదరాబాద్:
మహీంద్రా యూనివర్సిటీ డ్రగ్స్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. హైదరాబాద్‌కు అక్రమంగా కొరియర్ల ద్వారా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు తేలింది. ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ మధ్యలో హెరాయిన్ ప్యాకెట్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మట్టి గాజుల మాటున కొరియర్ ద్వారా డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు.

మిగతాది 2లో



2లో..




## తీరనున్న యూరియా కష్టాలు

- ఫలించిన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్29 :
యూరియా కోసం ఎదురు చూస్తోన్న రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుభవార్త చెప్పారు. యూరియా సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలిస్తున్నాయని.. ఇందులో భాగంగానే వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని తెలిపారు.



## జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

- పోలీసుల చొరవతో మెల్లగా కదిలిన వాహనాలు
- కిలోమీటర్ల మేర నిలిచి పోయిన వేలాది వాహనాలు

## డబుల్ ఇంజిన్ సర్కారు వల్లే ఏపీలో అభివృద్ధి

పేజి 2లో

- రాష్ట్రాభివృద్ధికి స్పష్టమైన విజన్ అవసరం.
- తెలంగాణ జీడీపీలో 11% శంషాబాద్ విమానాశ్రయం నుంచే వస్తుంది.



# తీరనున్న యూరియా కష్టాలు

మొదటిపేజీ తరువాయి

2025, సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, ధామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని చెప్పారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకుంటుందని.. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని తెలిపారు.

గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం కురిసిన విషయం తెలిసిందే. ఈ వర్షానికి రాష్ట్రంలోని చాలా జిల్లాలో తీవ్రంగా పంట దెబ్బతిన్నది. ఈ క్రమంలో శక్రవారం సాయంత్రంలోగా పంట నష్టంపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు వరద ప్రభావిత జిల్లా కలెక్టర్లతోమంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

# మట్టిగాజులు.. ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు.. డ్రగ్స్ కేసులో సంచలనాలు

మొదటిపేజీ తరువాయి

10 కొరియర్ సంస్థల నుండి రెండేళ్లలో రూ.100 కోట్ల విలువైన డ్రగ్స్ తరలించినట్టు పోలీసులు గుర్తించారు.కొరియర్ ద్వారా గుట్టుచప్పుడు కాకుండా ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు గం జాయి రవాణా చేస్తున్న ఓ ముఠా గుట్టును ఈగల్ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) టీం రట్టు చేసిన సంగతి తెలిసిందే. హైదరాబాద్‌లోని మహీంద్రా యూనివర్సిటీ విద్యార్థులకు ఈ గంజాయి చేరవేస్తున్నట్టు ఆధారాలు లభించాయి.

జీడిమెట్లలోని సూరారంలో శివాలయం కాలనీలో నిర్వహించిన ఆపరేషన్‌లో ఈ డ్రగ్ రాకెట్‌లో కీలకంగా పనిచే స్తున్న నలుగురిని అరెస్టు చేసి.. 1.15 కిలోల గంజాయి, 47 గ్రాముల ఓజీ వీడ్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా నుంచి గంజాయి కొనుగోలు చేస్తున్న 50 మంది మహీంద్రా యూనివర్సిటీ విద్యార్థులను ఈగల్ టీం గుర్తించింది. ఓ నైజీరియన్ తన నెట్‌వర్క్ ద్వారా ఢిల్లీ, బీదర్ నుంచి పలు కంపెనీల పేరిట కొరియర్ ద్వారా డ్రగ్స్‌ను హైదరాబాద్ కు చేరవేదయంతో పాటు స్థానికంగా ఉన్న పెడ్లర్ల ద్వారా మహీంద్రా యూనివర్సిటీ విద్యార్థులకు విక్రయిస్తున్నట్టు గుర్తించారు.

ఈ ఆపరేషన్‌లో మణిపూర్‌కు చెందిన నెవెల్ టాంగ్ బ్రామ్‌తో పాటు అంబటి గణేశ్, బూసా శివకుమార్, మహ్మద్ అషర్ జావేద్ ఖాన్‌ను అరెస్టు చేశారు. యూనివర్సిటీకి చెందిన 14 మం ది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా ఐదుగురికి పాజిటివ్ వచ్చింది. మల్నాడు రెస్టారెంట్ కేసులో లింకులతో.. మల్నాడు రెస్టారెంట్ కేసు విచారణ సందర్భంగా తెరపైకి వచ్చిన శ్రీమారుతి కొరియర్స్ ఫ్రాంచైజీ రాజేష్ ఎంటర్ ప్రైజెస్ అనే సంస్థ పేరిట రెండు పార్సిళ్లు డీటీడీసీ కొరియర్ సంస్థ ద్వారా ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు పంపినట్టు ఈగల్ అధికారులు గుర్తించారు. ఆ పార్సిళ్లపై ఉన్న మొబైల్ నంబర్లు భారతీయ మొబైల్ నంబర్లుగానే ఉన్నా.. నైజీరియా నుంచి నిక్ అనే వ్యక్తి వాడుతున్నట్లు తేలింది.

# సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

మొదటిపేజీ తరువాయి

అయితే జస్టిస్ పంచోలీని సుప్రీంకోర్టుకు ఎంపిక చేస్తూ కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై ఆసభ్యుల్లో ఒకరైన జస్టిస్ బి.వి.నాగరత్న భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. భారత హైకోర్టు జడ్జీల సీనియారిటీ– జాబితాలో జస్టిస్ పంచోలి 57వ స్థానంలో ఉన్నారని, ఆయనకంటే సీనియర్లుగా ఉన్న పలువురు ప్రతిభావంతులైన జడ్జీలు ఉన్నారని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. జస్టిస్ పంచోలికి పదోన్నతి కల్పించాలన్న నిర్ణయం జ్యుడీషియల్ నిర్వహణకు ప్రతికూలంగా ఉందని, ఇది సుప్రీంకోర్టు కొలీజియం విశ్వసనీయతను ప్రమాదంలో పడేస్తుందని అన్నారు. 4:1 మెజారిటీ–తో కొలీజియం ఆగస్ట్ 25న జస్టిస్ అరాధేతో పాటు– జస్టిస్ పంచోలిని సిఫారసు చేసింది. సుప్రీంకోర్టుకు వారి నియామకాన్ని 48 గంటల్లోనే, ఆగస్ట్ 27న ప్రకటించారు. జస్టిస్ పంచోలీ 1968, మే 28న అహ్మదాబాద్‌లో జన్మించారు. 2016 జూన్‌లో గుజరాత్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 జులైలో ఆయన పాట్నా హైకోర్టుకు బదిలీ కాగా 2025 జులై 21న పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జస్టిస్ అరాధే 1964లో జన్మించారు. 2009 డిసెంబర్‌లో మధ్యప్రదేశ్ అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2011 ఫిబ్రవరిలో హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2016లో జమ్మూకాశ్మీర్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2018లో మే నుండి ఆగస్ట్ వరకు మూడు నెలల పాటు– దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. జస్టిస్ అరాధే కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2022 అక్టోబర్ వరకు దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 జులైలో తెలంగాణ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు అనంతరం 2025 జనవరి 21న బాంబే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల జాబితాలో జస్టిస్ అరాధే మూడవ స్థానంలో ఉన్నారు. జస్టిస్ పంచోలి 19వ స్థానంలో ఉన్నారు.

# ఆసియా టెక్నాలజీ హబ్‌గా విశాఖ

ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ ఏర్పాటు– కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు. దీని ద్వారా విశాఖ భారత్‌కే –టెక్నాలజీ హబ్‌గా ఎదుగుతుందని అన్నారు. విశాఖలో ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఐటీకి సరికొత్త గమ్యస్థానం విశాఖ అని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలో అనేక అవకాశాలున్నాయని వివరించారు. ఈ రంగంలో ఏపీ 50 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కలిగి ఉందన్నారు. వ్యవసాయం నుంచి 35 శాతం జీఎస్డీపీ వచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమే అని వివరించారు.

# జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

మొదటిపేజీ తరువాయి

పోలీసులు రంగంలోకి దిగి వాహనాలు మెల్లగా కదిలేలా చర్యలు చేపట్టారు. రోడ్డు కోతకు గురికావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళు తున్న వాహనాలు నెమ్మదిగా కదిలాయి. సుమారు గంటకు పైగా ఈ పరిస్థితి నెలకొంది. సదాశివనగర్ మండలం నుంచి భిక్కనూర్ టోల్‌గేట్ వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. బుధవారం, గురువారం కురిసిన వర్షాలకు టెక్రియాల్, సారంపల్లి వద్ద బ్రిడ్జి కోతకు గురైంది. మరోచోట రోడ్డు కొట్టుకుపోయింది. ఈ నేపథ్యంలోనే బుధవారం నుంచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. గురువారం రాత్రి కూడా వాహనాలు పెద్దఎత్తున నిలిచిపోవడంతో పరిస్థితిని ఎస్పీ రాజేశ్ చంద్ర పర్యవేక్షించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. త్వరగా రహదారులకు మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలావుంటే కామారెడ్డి జిల్లాను భారీ వర్షం కకావికలం చేసింది. దీనినుంచ ఇప్పట్లో తేరుకునేలా లేదు. కామారెడ్డి పట్టణంతోపాటు రాజంపేట, భిక్కనూరు, దోమకొండ మండలాల్లో జనజీవనం స్తంభించింది. రాజంపేట మండలంలోని ఆర్గొండ గ్రామంలో 24 గంటల్లో అత్యధికంగా 44 సెం.మీ. వర్షపాతం నమోదైంది. మరికొన్ని మండలాల్లో 20 సెం.మీ. మేర వర్షం కురిసింది. కామారెడ్డి పట్టణంలోని పెద్దచెరువు అలుగు ఉధృతంగా ప్రవహించడంతో హైదరాబాద్‌కు వెళ్లే మార్గంలోని పైవంతెన మీది నుంచి నీరు ప్రవహించింది. సిరిసిల్ల మార్గంతోపాటు– నిజాంసాగర్ మార్గంలోనూ రోడ్లు ధ్వంసమవడంతో పట్టణానికి మూడు వైపులా రాకపోకలకు ఆటంకం కలిగింది. పెద్దచెరువు అలుగుతో కిందనున్న జీఆర్ కాలనీలో ఇళ్లలోకి నీళ్లు చేరాయి. పదుల సంఖ్యలో కార్లు, ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. భిక్కనూరు– తలమడ్ల స్టేషన్ల మధ్యలో రామేశ్వరపల్లి గ్రామశివారులో వరద ఉధృతికి రైల్వేకట్ట తెగింది. రైల్వేట్రాక్ కింద కంకర, మట్టి కొట్టుకుపోయాయి. దీంతో నిజామాబాద్–హైదరాబాద్ మార్గంలో రైళ్లు నిలిచాయి. జాతీయ రహదారి 44పై భిక్కనూరు టోల్‌గేట్ వద్ద ఎడ్లకట్ట వాగు ప్రవాహం చేరడంతో పాక్షికంగా రోడ్డు దెబ్బతింది. భిక్కనూరు వద్ద రహదారిపై 20 కి.మీ.కు పైగా వాహనాలు గంటల తరబడి నిలిచాయి. అధికారులు వారికి ఆహారంతోపాటు– తాగునీరు సమకూర్చారు. కామారెడ్డి మండలం క్యాసంపల్లి వద్ద నిజామాబాద్ వెళ్లే మార్గంలో గురువారం జాతీయ రహదారి కుంగిపోయింది. టేక్రియాల్ వద్ద పెద్దచెరువు ప్రవాహంతో ఒకవైపు మొత్తం జాతీయ రహదారి కుంగింది. జిల్లావ్యాప్తంగా 130 రోడ్లు ధ్వంసమయ్యాయి. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం హోన్నాజీపేట, వాడి గ్రామాల్లో చెరువు కట్టలు తెగడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం గ్రామ ప్రజలను వరద నీరు చుట్టు–ముట్టింది. రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి ఒడ్డున ఉన్న ఆశ్రమంలోకి నీరు చేరడంతో సాధువుల్ని, పశువుల్ని రక్షించేందుకు రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నారు.

# హైదరాబాద్‌లో నిమజ్జన సందడి ట్యాంక్‌బండ్‌పై ఆంక్షలు అమలు

మొదటిపేజీ తరువాయి

నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను బట్టి ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా పీవీఎన్ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు– చేశారు. సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలను కవాడిగూడ మీదుగా దారి మళ్లించారు. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ స్టేడియం దగ్గర నిమజ్జనాల కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన ఊరేగింపునకు సీసీ కెమెరాలు, డ్రోన్లు, కోడ్ స్కిక్కర్లతో పర్యవేక్షిస్తున్నారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా శు క్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు– పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ఎ÷–లాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.ఈ నేపథ్యంలో సెయిలింగ్ క్లబ్ జంక్షన్, వీవీ విగ్రహం, తెలుగు తల్లి జంక్షన్, డీబీఆర్ మిల్స్, కవాడిగూడ ఎక్స్ రోడ్డు, నల్లగుట్ట బ్రిడ్జ్, బుద్ధ భవన్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లిస్తామని వివరించారు. అలాగే అప్పర్ ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు మార్గాల్లో అవసరాన్ని బట్టి ఆంక్షలు అమలు చేస్తామన్నారు. లిబర్టీ, ఖైరతాబాద్, సికింద్రాబాద్, పంజాగుట్ట వైపు వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు కీలక సూచన చేశారు. అలాగే కవాడిగూడ, బేగంపేట్, మినిస్టర్ రోడ్, తెలుగు తల్లి÷–లఫై ఓవర్ మీదుగా ట్రాఫిక్ మళ్లిస్తామని చెప్పారు. వినాయక చవితి సందర్భంగా పండగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ మేరకు హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రతి గల్లీలో భారీగా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు– చేశారు. ఈ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానుంది. ఇవి సెప్టెంబర్ 5వ తేదీతో ముగియనున్నాయి. అందుకోసం ప్రభుత్వం ఏర్పాట్లు– చేసింది. ఇక ఈ నిమజ్జనం నేపథ్యంలో నగరంలో పోలీసులు భద్రతతోపాటు– నిఘాను పటిష్టం చేశారు. ఈ నిమజ్జనానికి తరలివచ్చే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు– చేశారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ కు ఏపీలో పుష్కలంగా అవకాశాలు

మొదటిపేజీ తరువాయి

అలాగే జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని.. దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని సీఎం తెలిపారు. అలాగే

2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆక్వా హబ్ గా ఉందని స్పష్టం చేశారు.

### ఫుడ్ ప్రాసెసింగ్ లో అవకాశాలు- ప్రోత్సాహకాలు

ఆంధ్రప్రదేశ్ లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే విస్తృతమైన మౌలిక సదుపాయాలు కూడా ఏపీ సొంతమని పెట్టుబడి దారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని అన్నారు. ఫుడ్, బెవరేజ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, మసాలా దినుసులు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం వెల్లడించారు. గత ఏడాది రాష్ట్రానికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు.

### మారుతున్న జీవన శైలితో పెట్టుబడులకు అవకాశాలు

ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయం అని సీఎం పిలుపునిచ్చారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని అన్నారు. వన్ ఫ్యామిలి – వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని కూడా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఫుడ్, బెవరేజెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను కూడా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తామని అన్నారు. అలాగే అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. ట్రేసబిలిటి, సర్టిఫికేషన్, ప్యాకేజింగ్ లాంటి సవాళ్ల పై దృష్టి పెడుతున్నామని సీఎం తెలిపారు. మరోవైపు భారత్ లో తయారయ్యే ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ బ్రాండ్స్ గా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అందమైన విశాఖ ఇప్పుడు దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరంగా ఖ్యాతి గడించిందన్నారు. త్వరలోనే సీ కేబుల్, డేటా సెంటర్లు కూడా విశాఖలో ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ సహా వ్యవసాయాధారిత పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ప్రోత్సహించేందుకు అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చాప్టర్ ఏర్పాటు కానుండటం సంతోషదాయకమని ముఖ్యమంత్రి అన్నారు.


### ఏపీలో ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ పై చర్చలు

ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ మూడో ఎడిషన్ లో ఏపీలో విలువ జోడించిన ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్ చేసిన ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిగింది. అలాగే ఆక్వా రంగంలో బ్రీడింగ్, నాణ్యమైన ఫీడ్, వ్యాధుల నియంత్రణ, ఎక్స్‌పోర్ట్ లింకేజిపై పారిశ్రామిక వేత్తలు, నిపుణులు, పరిశోధకులు చర్చించారు. పంట ఉత్పత్తి అనంతర నష్టాల నివారణ, స్మార్ట్ కోల్డ్ చెయిన్, లాజిస్టిక్స్ సదుపాయాలపై దృష్టి పెట్టే అంశంపైనా చర్చలు చోటు చేసుకున్నాయి. డైరీ, పౌల్ట్రీ, మాంసం ప్రాసెసింగ్ యూనిట్ల ఆటోమేషన్, ఎగుమతి ప్రమాణాలపై సదస్సులో చర్చించారు. ఈ సమావేశానికి ఏపీ మంత్రులు టీజీ భరత్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీపీసీఐ చైర్మన్ మోహిత్ సింగ్లా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామిక ప్రతినిధులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎగుమతి దారులు, నిపుణులు హాజరయ్యారు.

# డబుల్ ఇంజిన్ సర్కారు వల్లే ఏపీలో అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం: స్పష్టమైన విజన్ ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విశాఖ నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన ఏరోస్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ సీఐఐ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. “శంషాబాద్ విమానాశ్రయానికి అన్ని వేల ఎకరాలు ఎందుకని ఆనాడు చంద్రబాబును అందరూ అడిగారు. ఇప్పుడు తెలంగాణ జీడీపీలో 11శాతం శంషాబాద్ విమానాశ్రయం నుంచే వస్తోంది. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. పునరుత్పాదక ఇంధన వనరుల ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో పరిపాలన చూసే కేంద్రం అండగా ఉంటోంది. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను



ఆహ్వానిస్తున్నాం. 15శాతం వృద్ధిరేటు దిశగా వెళ్తున్నాం. డబుల్ ఇంజిన్ సర్కారు వల్లే రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టగలిగాం” అని వివరించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రుషికొండ భవనాలను పరిశీలించిన పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. “మొత్తం 7 బ్లాక్‌లకు 4 మాత్రమే పూర్తిచేశారు. వాటికోసం రూ.454 కోట్లు ఖర్చుపెట్టారు. గతంలో మమ్మల్ని రానివ్వకుండా ఎన్నో అడ్డంకులు సృష్టించారు. హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు ఏడాదికి రూ.7కోట్ల ఆదాయం వచ్చేది.. ఇప్పుడు కేవలం కరెంటు బిల్లుకే రూ.15లక్షలు అవుతోంది. ఇప్పటికే జరగాల్సిన డ్యామేజ్ జరిగింది. లోపల పెచ్చులు ఊడిపోతున్నాయి. కొన్నిచోట్ల లీకేజ్ అవుతోంది. జగన్ నివాసముండేందుకు ఈ భవనాలను కట్టారు.. కానీ దీన్ని టూరిజం కింద ఎలా అభివృద్ధి చేయాలనేది ఆలోచిస్తున్నాం. ఈ నిర్మాణాన్ని ఎలా ఉపయోగించాలనే దానిపై ఆలోచన చేస్తున్నాం. రుషికొండ భవనాలపై అసెంబ్లీ వేదికగా చర్చ జరగాలి” అని పవన్ కల్యాణ్ అన్నారు.

# ఆర్కే సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 నల్గొండ జిల్లా.దేవరకొండ**

దేవరకొండ లో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా. ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మహనీయుడు మేజర్ ధ్యానచంద్ జయంతి పురస్కరించుకొని నివాళు లు అర్పించి స్మరించడం జరిగింది. ఈ కార్యక్రమలో క్రీడాకారులు, విద్యార్థులు విద్యార్థినులు ఫౌండేషన్ వారు నిర్వహించిన 2కే రన్ లో పాల్గొని వివిధ విభాగాలలో గెలుపొందారు. అనంతరం.ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ మాట్లాడుతూ



నిరంతర కృషి, పట్టుదల ఉంటేనే క్రీడాలలో రానించగలరని, క్రీడలు శారీరకంగా మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉండడానికి దోహదం చేస్తాయని తెలియజేస్తూ, ఈ కార్యక్రమంకు క్రీడాకారులను ప్రోత్సహించిన కరాటే మాస్టర్ శ్రీను,కబ్బడి కోచ్ చరణ్, పి ఈ టి ఉపాధ్యాయులు రాణి, వనిత, అజయ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అదితిగా సీనియర్ జర్నలిస్ట్ ముసిని అంజి పాల్గొని 2కే రన్ జెండా ఊపి క్రీడాకారులకు ఉత్సాహ పరిచారు. గెలుపొందిన వారికీ ఫౌండేషన్ అధ్యక్షులు నగదు బహుమతి అందజేసిన అనంతరం పండ్లు మరియు వాటర్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. కిరణ్ కుమార్, ఉప అధ్యక్షులు అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్,.మక్బూల్.కొండ ప్రేమ్ కుమార్, డాన్స్ మాస్టర్ జగన్, లక్ష్మణ్,శరత్, మల్లేష్,గుండాల వెంకట్ యాదవ్, టీ ప్రతాప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా రైతులకు అందుబాటులో ఉంచి బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి:సిపిఐ

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 29.నల్గొండ జిల్లా. దేవరకొండ**

రైతు సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి మైనుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ రైతులకు అందుబాటులో యూరియా ఉంచాలని వర్షాకాలం అదును సమయంలో యూరియా లేకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాకు గాను 35 వేల



మెట్రిక్ టన్నులు రావడం రైతులకు సరిపోవడంలేదని మిగిలిన 15వేల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే అందించి రైతులకు ఇబ్బందులను తొలగించాలని ఆయన అన్నారు యూరియా బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న దళారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారుల నిర్లక్ష్యం వైఖరి విడనాడాలని ఆయన అన్నారు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకొని ఎడల రైతు సంఘం ఆధ్వర్యంలో పోలీసులకు పట్టించి కేసులు పెట్టిస్తామని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి పళ్ళ రంగారెడ్డి సిపిఐ నాయకులు ఉప్పునూతల వెంకటయ్య వై పాండురంగారెడ్డి నూనె రామస్వామి జూలురి వెంకటరాములు ఎండి మాహీనుద్దీన్ మొగిళ్ల వెంగళయ్య కిన్నెర యాదయ్య కృష్ణారెడ్డి యాదవ రెడ్డి కాటం గోవర్ధన్ మహేష్ మల్లేష్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యంగా పరివర్తన యశోద ఫౌండేషన్

- పేదలకు, దాతలకు వారధిగా నిలుస్తున్న వెంకటేశ్వర్లు
- వృద్ధులు, దివ్యాంగులకు చేయూతనిస్తున్న 'కొమ్మగిరి'

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 భద్రాచలం :**

గత 15 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారాయన. స్వతహాగా తాపీ మేస్త్రి అయినా కూడా ఆయనకున్న సామాజిక బాధ్యత ఆ దిశగా నడిపించలేదు. తాను పడిన కష్టాలు మరొకరు పడకూడదనే ఉద్దేశంతో తన వంతుగా తనలాంటి వారికి సహాయం చేసేందుకు కృషి చేస్తున్నారు. తన వద్ద లేకున్నా గానీ దాతల సహకారంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఏజన్సీ ప్రాంత ప్రజల మన్ననలు పొందుతున్న 'కొమ్మగిరి వెంకటేశ్వర్లు' గురించి 'జన సముద్రం న్యూస్' ప్రత్యేక కథనం ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలంలో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులుగా, సేవాతత్పరునిగా పేరు గడించారు 'కొమ్మగిరి వెంకటేశ్వర్లు'. వారి కుమార్తె కొమ్మగిరి యశోద గత 28 సం?ల నుండి మంచానికే పరిమితమై వికలాంగత్వంతో బాధపడుతోంది. తన కుమార్తె పరిస్థితి తెలిసిన ఆయన, అందులో ఉండే కన్నీటి బాధలు మరొకరికి రాకూడదని, వచ్చిన వారిలో కొంత మందికైనా దూరం చేయాలనే ఉద్దేశంతో



'పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి' స్వచ్ఛంద సంస్థను స్థాపించి తనకు చేతనైనంత మేరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. తనకు వచ్చిన పని చేసుకుంటూ తన కుటుంబాన్ని తాను పోషించుకునే అవకాశం ఉన్నా కూడా, తన కుటుంబంలా మరెవ్వరూ బాధపడకూడదనే ఉద్దేశంతో వెంకటేశ్వర్లు ఎన్ని విమర్శలు వచ్చినా కూడా చిరునవ్వే సమాధానంగా ముందుకు సాగుతున్నారు. వృద్ధులకు, అనాథలకు, వికలాంగులకు, పేదలకు ప్రతి నెలా అన్నదానం, దుస్తుల దానం, బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. తన పరిధిలో సహాయం చేయలేని పరిస్థితి ఉంటే దాతలకు సమస్యను వివరించి వారి సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మానవత్వం కలిగిన మహోన్నత వ్యక్తులు ఆర్థిక సహకారం అందిస్తే ఇంకా ఎక్కువ మందికి మా సంస్థ ద్వారా సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని, మీ సహకారం వృద్ధులకు, వికలాంగులకు, అనాథలకు, పేదలకు జీవితాన్ని ప్రసాదించే విధంగా ఉంటుందని కొమ్మగిరి




వెంకటేశ్వర్లు ఆకాంక్షిస్తున్నారు. సుమారు 15 సంవత్సరాలుగా సాగుతున్న కొమ్మగిరి వెంకటేశ్వర్లు సేవా కార్యక్రమాల పరంపర మున్ముందు కూడా సజావుగా సాగాలంటే మనందరి సహకారం అవసరం. ఎంతో మందికి సేవా కార్యక్రమాలు చేయాలని ఉన్నా, చేసేందుకు సమయం లేకపోవచ్చు. సమయం లేదని బాధపడే మనస్సున్న మహారాజులు 'కొమ్మగిరి వెంకటేశ్వరు' వంటి వారికి చేయూతనందిస్తే పేద ప్రజల సమస్యలు కొంత మేర అయినా పరిష్కారమవుతాయి. లేదా వారి ఆకలి బాధలనైనా తీర్చినవారమవుతాము.

# బీబీనగర్ ఏయిమ్స్ హాస్పిటల్ కి వెళ్లే సర్వీస్ రోడ్ లో నిల్వ ఉన్న నీళ్లను వెంటనే తొలగించాలి

- సిపిఎం డిమాండ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు 29) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ ఏయిమ్స్ హాస్పిటల్ కి వెళ్లే సర్వీసు రోడ్ లో ఇటీవల కురిసిన వర్షాలతో నీళ్లు నిల్వ ఉండడంవల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం జరుగుతుందని,వెంటనే నీళ్లను తొలగించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున నిల్వ ఉన్న నీటిలో నిలబడి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ అటు ఎయిమ్స్ వైపు,ఇటు రంగాపురం వైపు సర్వీస్ రోడ్ ఎత్తు ఉండడం వల్ల నీళ్లు నిల్వ ఉన్నచోట డౌన్ కావడంతో ఇక్కడ నీళ్లు నిలుస్తున్నాయని అన్నారు.వర్షం పడ్డ ప్రతిసారి రవాణాకు అంతరాయం కలుగుతుందని,దీనికి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అప్పుడు రోడ్డు నిర్మాణం చేస్తున్న సమయంలో సర్వీస్ రోడ్డుకు కుడివైపున ఉన్న పొలాల్లోకి నీళ్లు వెళ్లేవని అన్నారు.ఇప్పుడు సర్వీస్ రోడ్డు వెంట హోటల్స్,టీ షాప్స్,ఇతర




దుకాణాలు ఏర్పడడం వల్ల నీళ్లు పొలాల్లోకి వెళ్లలేక ఇక్కడే నిల్వ ఉండడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.టూ వీలర్ వెహికిల్స్ నీటిలో ఆగిపోతున్నాయని,దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, రవాణాకు అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రానున్న కాలంలో ఇట్టి సమస్య మరింత జటిలం కాకుండా ఉండాలంటే స్థానిక ఎమ్మెల్యే,ఎంపీలు జోక్యం చేసుకొని, ఇట్టి స్థలాన్ని పరిశీలించి శాశ్వత పరిష్కారానికి తగిన నిధులు కేటాయించి, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్,శివగల్ల బాలయ్య, సుగుణమ్మ, ఎరుకలి నరసింహ,స్వర్ణలత,మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడిపిస్తూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న కోచింగ్ సెంటర్లు

- ప్రభుత్వ నిబంధనలు పాటించని కోచింగ్ సెంటర్లు
- నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు
- హాస్టళ్ల పేరుతో లక్షల ఫీజులు దండుతున్న కోచింగ్ సెంటర్లు
- తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని కోచింగ్ సెంటర్లు మూసివేయాలి
- బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ



**జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 నల్గొండ జిల్లా.దేవరకొండ**

దేవరకొండ,కొండమాల్లెపల్లిలలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు లేకుండా పేద విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు అని ఆయన అన్నారు. దేవరకొండ పట్టణంలో సైనిక్,నవోదయ,గురుకుల మరియు ఇతర కోచింగ్ పేరిట హాస్టల్ అని చెప్తూ దాదాపు ఒక విద్యార్థికి లక్ష అరవై వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు.తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని కోచింగ్ సెంటర్లు మూసివేయాలి ఆయన డిమాండ్ చేశారు.

# పెన్షన్ విద్రోహ దినం విజయవంతం చేయాలి.

- పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్.



**కోరుట్లనియోజకవర్గం (జనసముద్రం న్యూస్ ఆగస్టు 29) కోరుట్ల :**

పాత పెన్షన్ సాధనకు సెప్టెంబర్ 1న టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు ఉదయం 9 గంటలకు నిర్వహించే పెన్షన్ విద్రోహ దినం ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.శుక్రవారం కొరుట్ల డివిజన్ కేంద్రంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల సంఘ కార్యాలయంలో డివిజన్ స్థాయి పెన్షనర్ల సమావేశం జరిగింది. సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ అలాగే అదే రోజు హైదరాబాద్ లో టీ జీ ఈ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో సాయంత్రం 3 గంటలకు నిర్వహించే పాత పెన్షన్ సాధన పోరాట సభలో కొరుట డివిజన్ పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని తీర్మానించారు. సమావేశంలో కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, కార్యదర్శి రాజ్ మోహన్, కోశాధికారి లక్ష్మినారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్ ,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య,గుంటుక సాంబమూర్తి, వెల్మల ప్రకాష్ రావు, కోరుట్ల,మేడిపల్లి,కథలాపూర్ మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 29**

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. హౌస్ కన్స్ట్రక్షన్ కు సంబంధించి ఇంటి నెంబర్ ఇచ్చేందుకు బాధితుడి నుంచి రూ.20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. బాధితుడు ఏసీబీని సంప్రదించగా, ఉచ్చుపన్నిన అధికారులు నాగరాజును రెడ్‌హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీబీ కరీంనగర్ డీఎస్పీ విజయ్‌కుమార్ వెల్లడించారు.

# మీసేవ కేంద్రాలకు దరఖాస్తులు

**రంగారెడ్డి జిల్లా,మొయినాబాద్ : జనసముద్రం న్యూస్ (ఆగస్ట్ 29)**

మొయినాబాద్ మున్సిపల్ తో పాటు మండల పరిధిలో. 3 మీసేవ కేంద్రాల ఏర్పాటు కు ప్రభుత్వం. నోటిఫికేషన్ విడుదల చేసింది అని తహసిల్దార్ గౌతమ్ కుమార్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధి లోని అజీజ్ నగర్, హిమాయత్ నగర్,మండల పరిధిలోని కనకమామిడి లో మీసేవ కేంద్రాల ఏర్పాటుకు హర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 20 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు అన్నారు అభ్యర్థులు జిల్లా కలెక్టర్ పేరుతో రూ: 500 డీడీ తీసి %=ఇూ% కార్యాలయం లో అందించగలరు. వచ్చిన వికాసాని సద్వినియోగం చేసుకోగలరు అని మొయినాబాద్ హార్హులకు విజ్ఞప్తి.




# జై గట్టు మైసమ్మ ఆటో స్టాండ్ అధ్యక్షులు తోకరాజు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.29) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ పట్టణ కేంద్రంలో జై గట్టు మైసమ్మ ఆటో స్టాండ్ అధ్యక్షులు తోకరాజు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనుష్ గౌడ్ పాల్గొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.భక్తులు అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తోకరాజు,ఎం రాజు,భీమ రవి,కే శ్రీనివాస్, బలవంత్, జంగయ్య, శంకర్, బిట్టు, సురేష్ ,లింగాల రాజు, ఎమ్మెస్ కే,గుమ్మడి నర్సింగ్ రావు, సునీల్, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం తక్షణం చేపట్టాలి

- గ్రామాలలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలి
- సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.29) జనసముద్రం న్యూస్

భువనగిరి మండలం అనాజిపురం నుండి రాయిపహాడ్ తండతో పాటు వివిధ గ్రామాలకు రాకపోకలు సాగించే చిన్నేరు వాగుపై తక్షణం బ్రిడ్జి నిర్మాణం చేయాలని,గ్రామాలలో పేరుకపోయినా ప్రజాసమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున సిపిఎం ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం, పెంచికల్ పహాడ్,రామకృష్ణాపురం గ్రామాలలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులకు మెమోరండాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ పెంచికల్ పహాడ్ గ్రామంలో అధిక వర్షాలతో నష్టపోయిన పదిమంది రైతులకు వెంటనే నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని, గ్రామంలో స్మశాన వాటిక నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల



చేయాలని,అనాజిపురం గ్రామంలో అర్హత కలిగిన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామాలలో రోడ్లు, మురికి కాలువలు,వీధిలైట్ల సమస్యలు చాలా పెద్ద ఎత్తున ఉన్నాయని,ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించి పరిష్కరించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గెలిస్తే పెన్షన్స్ పెంచి ఇస్తామని చెప్పి,రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ అమలు చేయలేదని,గత ఏడు ఎనిమిది సంవత్సరాలుగా అన్ని అర్హతలు ఉండి దరఖాస్తు చేసుకున్న వృద్ధులు,వితంతులు,వృత్తిదారులకు ఇప్పటికైనా పెన్షన్స్ మంజూరు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమిలేని పేదలందరికీ అమలు చేయాలని, మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయల తోపాటు గ్యాస్ సబ్సిడీని కూడా ఇవ్వాలని అన్నారు.ఆయా గ్రామాల్లో ఉన్న లింకు రోడ్ల సమస్య పరిష్కరించాలని, పెంచికల్పాడు గ్రామంలో నుండి వెళ్ళుచున్న బస్వాపురం ప్రాజెక్టు కాలువకు తూములు ఏర్పాటు చేసి,ఈ ప్రాంతంలో ఉన్న చెరువులన్నీ నింపి రైతాంగానికి



సాగునీరు అందించాలని,భునాదిగాని కాలువలో భూములు కోల్పోతున్న రైతాంగానికి మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని అంజయ్య డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం రేపు మండల తహశీల్దార్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్,సిపిఎం అనాజిపురం రెండవ శాఖా కార్యదర్శి కదారి కృష్ణ,పెంచికలపహాడ్ శాఖ కార్యదర్శి సుబ్బురు పోచయ్య,రెండు గ్రామాలకు సంబంధించిన సిపిఎం కార్యకర్తలు,ప్రజలు ఎండి వలి,బొల్లేపల్లి స్వామి,తోటకూరి మల్లేష్,కడమంచి నరసింహ, గోపి సాయిలు,సుబ్బురు లక్ష్మి,బాసాని యాదయ్య, నాగారపు నాగయ్య,కదారి మల్లయ్య, గంగదారి శంకరయ్య, బొల్లెపల్లి యాదగిరి, పన్నాల దినేష్, సిలువేరు ప్రమీల, బాలమణి, సరిత, సుజాత, లక్ష్మి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల 2025 ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్...

- ఓటర్ లిస్టు ఏర్పాటు అఖిలపక్షం సమావేశం...

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల 2025 ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ తదితర అంశాలపై అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ఇన్చార్జ్ డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది జిల్లా లోని 17 మండలలు 427 గ్రామపంచాయతీలు 3704 వార్డులకు సంబంధించిన ఓటర్ లిస్ట్ లు రడిచేయడం జరిగింది వాటిని పరిశీలించిన తర్వాత అభ్యంతరాలు ఉంటే తెలుపగలరని కలెక్టర్ కొరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి ఆలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గొంగడి సునీత రెడ్డి టౌన్ అధ్యక్షులు ఏవి కిరణ్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్ సిపిఐ జిల్లా కార్యదర్శి ఏశాల అశోక్ ఇమ్రాన్ బిజెపి జిల్లా నాయకులు చంద మహేందర్ గుప్తా అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

# బుచ్చాల యాదగిరి ఆకస్మిత గుండె పోటుతో మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం..

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో ఆకస్మిక మరణం పొందిన బిచ్చల యాదగిరి కుటుంబానికి భువనగిరి మండల అధ్యక్షులు వడపర్తి మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం గ్రామ శాఖ అధ్యక్షులు జిన్న సత్తయ్య ఉపాధ్యక్షులు ఉద్దె మారి రవి మండల కార్యదర్శి ఉడుత ధనకోటి యాదవ్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే షానుర్ బాబా యూత్ అధ్యక్షుడు ఉచ్చంతల రాజు మరియు సీనియర్ నాయకులు జమ్మని ఇస్తారి బరిగే బుచ్చయ్య బొట్టు చంద్రయ్య మైసయ్య బిచ్చల వెంకటేశం పాల్గొనడం జరిగింది.

# శివాజీ యూత్ అసోసియేషన్ గణేష్ వద్ద అన్నదానం....

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



భువనగిరి పట్టణం లో ప్రగతి నగర్ శివాజీ యూత్ అసోసియేషన్ గణపతి వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్యాస్ చిన్న సురేఖ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు మరియు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఇరపాక నరసింహ, ఉదయగిరి విజయకుమార్, బెల్లంకొండ ఉపేందర్, నాగేల్లి శ్రీనివాసరెడ్డి, గుర్రాల శ్రీనివాస్, ముల్తానిషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి

- పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధిఆగస్టు 29, 2025:

ప్రజల సంక్షేమానికి ప్రజా పాలన ద్వారా కృషి చేయడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో వరద నీటి పరిస్థితి, మాతా శిశు ఆసుపత్రిని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి 7 లక్షల నుండి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరిందని తెలిపారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వరదల కారణంగా ప్రతి సంవత్సరం మాత శిశు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న గర్భిణీలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతిసారి వారి సంక్షేమం కోసం ఇతర ఆసుపత్రులకు తరలించడం బాధాకరమని తెలిపారు. మంచిర్యాలజిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి పూర్తి అయిన తర్వాత మాతా శిశు ఆసుపత్రిని తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి నుండి తరలిస్తున్న గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో వరద పరిస్థితులపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు స్పందిస్తూ అవసరమైన ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నారని, ఇందులో భాగంగా ఎయిర్ సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో అవసరమైన నిధులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మంచిర్యాలజిల్లా



కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ నుండి 5.50 లక్షల క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టు నుండి 50 వేల క్యూసెక్కుల వరద నీటితో పాటు జిల్లాలోని వాగులు, చెరువుల నుండి అదనంగా దాదాపు 2 లక్షల క్యూసెక్కుల నీటిని కలుపుకొని 8 లక్షల క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి ఇన్ ఫ్లో అవుతుందని తెలిపారు. వరద నీటి కారణంగా మొదట ప్రభావితమయ్యే మాత శిశు ఆసుపత్రి నుండి గర్భిణీలు, బాలింతలు, పిల్లలను ఇతర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఇప్పటివరకు 179 మందిని తరలించడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంలో 30 కోట్ల రూపాయల వరకు పనులు పూర్తయ్యాయని, పనులను మరింత వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావస్తుందని, డిసెంబర్ 31వ తేదీన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను



ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పిడుగుపాటుకు గురై వైద్య సేవలు పొందుతున్న కోటపల్లి మండలానికి చెందిన రాజమల్లును పరామర్శించి బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. బాధితుని కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గడ్డం వెంకటస్వామి (కాకా) ట్రస్ట్ తరపున ఆసుపత్రికి కుర్చీలను అందజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని జైపూర్ మండలం కిష్టాపూర్, వేలాల గ్రామాలలో వరద నీటి కారణంగా ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. భారీ వర్షాలతో వరద నీటి కారణంగా నీట మునిగిన పంటల వివరాలు, సంబంధిత రైతుల వివరాలతో పూర్తి స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. నివేదికలో అర్హులైన రైతుల వివరాలు మాత్రమే ఉండాలని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో యూరియా, ఇతర ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని, కార్యచరణ ప్రకారం అందించడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు. వేలాల గ్రామ సమీపంలోని గోదావరి నది తీరాన్ని పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవోగా రమాదేవి నియామకం.

జన సముద్రం న్యూస్ ఆగస్టు 29 బ్యూరో చీఫ్ .టెంపుల్ టౌన్ భద్రాచలం.

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కార్య నిర్వహణ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించిన శ్రీమతి రమాదేవిని రాజన్న సిరి సిల్ల జిల్లా వేములవాడ దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా బదిలీ చేస్తూ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య ఉత్తర్వులు జారీ చేశారు. భద్రాచలం రామాలయంఈవోగా సమర్ధవంతంగా పనిచేసిన రమాదేవి ట్రాన్స్ఫర్ కావడం పట్ల స్థానికులు, భక్తులు ఆవేదన చెందారు.



ABSTRACT
... Department – Smt. L.Rama Devi, Special Grade De...
... in Endowments Department on deputation basis on ...
... and Conditions - Posting Orders - Issued.
REVENUE (ENDOWMENTS.I) DEPARTMENT
...4. Revenue (Services-I) Department, dt: 29.07.2025
...ama Devi, Special Grade Deputy Collector is hereby pla...
...partment on deputation basis on usual Foreign Servi...
...posted as Executive Officer, Sri Raja Rajeswara Swam...
...th immediate effect.
...tor, Endowments Departments, Telangana, Hyderabad ...
...n, accordingly.
...ER AND IN THE NAME OF THE GOVERNOR OF TELA...
SHAILAJA RAMAI...
PRINCIPAL SECRETARY TO ...
...dowments Department, Telangana, Hyderabad.
...vi, Special Grade Deputy Collector.
...The Director, Endowments Department.
...Services-I) Department (for information and necessary ac...
...ble Minister, Endowments.
...ble Minister, Revenue.
...pal Secretary to Government,
...dowments) Department.
...pal Secretary (Revenue) Department.
// FORWARDED :: BY ORDER //



# కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరం:- చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య" గారు.

చేవెళ్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ (ఆగస్ట్ 29) :

ఈరోజు చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" గారు చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో చేవెళ్ల మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన %=০%.11,01,276/- (రూపాయలు పదకొండులక్షల ఒకవెయ్యి రెండువందలడెబ్బైఆరు) విలువ గల 11 కళ్యాణ లక్ష్మీ / షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం చేవెళ్ల, మొయినాబాద్, శంకర్ పల్లి మరియు



షాబాద్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన మొత్తం %=০%.28,89,500/- (రూపాయలు ఇరవైఎనిమిదిలక్షల ఎనభైతొమ్మిదివేల ఐదువందలు) విలువ గల 66 చీఫ్ మిన్స్టర్



రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ంఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన,అన్నదాన కార్యక్రమం.

జనసముద్రం న్యూస్ హుజురాబాద్ ఆగస్ట్29



హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో మహర్షి యూత్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మహర్షి యూత్ ఆధ్వర్యంలో శ్రీ పశుపతినాథ్ దేవస్థానం అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి వేదమంత్రాలతో కుంకుమార్చన,అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విఘ్నేశ్వర నవరాత్రులు సమాజ హితం గురించి సమాజాన్ని ఏకం చేయడం భక్తి భావం పెంపొందించడం ద్వారా సమాజం మంచి కోసం నవరాత్రి ఉత్సవాలను వేడుకలను ప్రజలందరినీ ఏకం చేయడానికి భక్తి భావంలో ముందుకు తీసుకెళ్లడానికి హిందూ ధర్మాన్ని తెలుసుకుని ఆచరించడానికి గొప్పదైనటువంటి వేడుక శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి వేడుకలు అని ఈ ఉత్సవములను మహర్షి యూత్ సభ్యులు తెలియజేశారు. మహర్షి యూత్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో అన్నదానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహర్షి యూత్ సభ్యులు ,భక్తులు ,తదితరులు పాల్గొని మొక్కులు చెల్లించుకొని అన్న ప్రసాదాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం...

- కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 29**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అధికారులతో మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, గ్రామ పరిధిలోని ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ పరిశీలించాలన్నారు. అలాగే యూరియా పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్రంపై వివక్షత చూపుతుందని అన్నారు. అంతే కాకుండా విధులు సక్రమంగా నిర్వహించని పలు శాఖల అధికారులపై, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ప్రజలకు అందుబాటులో ఉండి విధులు సక్రమంగా నిర్వహించారు ఆదేశాలు జారీ చేశారు. బయ్యారం మండల కేంద్రంలో





స్థానిక రైతు వేదికలో ఈ రోజు శాసనసభ్యులు కోరం కనకయ్య బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి %ట% సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డా నాటి నుండి మండలంలో ఇప్పటివరకు 222 కల్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేశామని సుమారు 2 కోట్ల 22 లక్షల 25 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. ప్రస్తుతం ఈ రోజు 13 కళ్యాణ లక్ష్మి చెక్కులను 33 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు... అనంతరం జగ్గుతండా గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోత్ నాగరాజుకు మంజూరైన నూతన ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బయ్యారం తహసిల్దార్ నాగరాజు,ఎంపీడీఓ విజయ లక్ష్మి,ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం యువజన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి,ఏనుగుల రాకేష్, మాజీ ఎంపీపీ కిషన్ నాయక్,బరిగెల ఉపేందర్,కొండ లక్ష్మి, చెరుకుపల్లి నరసయ్య,నాగరాజు, భూక్యా రవి నాయక్, బోడ రమేష్,గట్ల గణేష్,చల్లా సురేష్, తొట్టి కృష్ణ, నెహ్రూ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- తక్షణమే మండల వ్యాప్త సమస్యలను పరిష్కరించాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.29)**

**జనసముద్రం న్యూస్**

భూదాన్ పోచంపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో,పట్టణంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని,జూలూరు రుద్రవెల్లి మధ్యన మూసి కాలువపై అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణము పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున భూదాన్ పోచంపల్లి మండలం,పట్టణంలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం వివిధ సమస్యలపైన తహశీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ మండల పరిధిలోని శివరెడ్డిగూడెం గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలాన్ని అదే గ్రామానికి చెందిన బొక్క వెంకటరెడ్డి అనే వ్యక్తి గ్రామపంచాయతీ కార్యదర్శి సహకారంతో ఆ స్థలాన్ని తన ఇంటి నెంబరు వేసి రసీదు రాసి ఇవ్వడంతో,అట్టి రసీదు సహాయంతో అట్టి గ్రామపంచాయతీ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని,ఆ విషయం పైన సంబంధిత అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి తప్పుడు రసీదు ఇవ్వడం జరిగిందని,అతనిపై చర్యలు



తీసుకొని బదిలీ చేశారు.కానీ తిరిగి అట్టి స్థలాన్ని గ్రామపంచాయతీ పరిధిలోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే అక్రమంగా కబ్జా చేసుకుని రిజిస్టర్ చేసుకున్న స్థలాన్ని రిజిస్టర్ రద్దు చేయించి,ఆ స్థలాన్ని యధావిధిగా గ్రామపంచాయతీకి తీసుకునే విధంగా చర్యలు తీసుకునేది పోయి,స్థానిక మండల అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అదేవిధంగా పోచంపల్లి నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే దారి రేణుపల్లి నుండి పెద్ద రావులపల్లి వరకు గుంతలు పడి చెరువులను తలపిస్తున్నాయని, అనేకమంది ప్రయాణికులు ఆ రోడ్డు వెంబడి వెళ్లి ప్రమాదాల గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి డబల్ రోడ్డు వెయ్యాలని సూచించారు.మండల వ్యాప్తంగా గ్రామాలలో రోడ్లన్నీ వర్షాలకు దెబ్బతిన్నాయని వాటిని బాగుచేయాలని అన్నారు.గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టగా స్థానిక ఎమ్మెల్యే హడావిడిగా రోడ్లను శంకుస్థాపన చేసి వదిలేసారని,అట్టి రోడ్లను వెంటనే వేయాలని అన్నారు.జలాల్ పూర్ చెరువు కట్టమీద ప్రమాదాలు జరిగి అనేకమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని,అధికారులు మాత్రం పట్టించుకోకుండ ప్రమాదాలు జరిగినప్పుడే బడ్జెట్ కేటాయిస్తూ పనులు మాత్రం చేయకుండా



గాలికి వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా జలాల్ పూర్ చెరువు కట్టపైన గోడ నిర్మాణం చేయాలని అన్నారు.పోచంపల్లి పట్టణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా మార్చి 24 గంటల వైద్యం అందించాలని,పోచంపల్లి మండలం జూబ్లక్ పల్లి,పట్టణంలో నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు వెంటనే పంపిణీ చేయాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీలు మలు చేయాలని కోరారు. మండల వ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఇంకా సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్,సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి పాల్గొని మాట్లాడగా ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల మాజీ కార్యదర్శులు పగిళ్ల లింగారెడ్డి,ప్రసాదం విష్ణు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు,గూడూరు బుచ్చిరెడ్డి,పట్టణ,మండల కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి,బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ,నెలకంటి జంగయ్య,నోముల కృష్ణారెడ్డి, పత్తి బిక్షపతి,సామ జంగారెడ్డి, నాయకులు వరాల మల్లారెడ్డి,కాగు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకలు జరుపుకున్న ప్రభుత్వ పెన్షనర్లు

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 30**

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవికుమార్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలు వచ్చే నెలలో కొన్ని పరిష్కారానికి నోచుకునే అవకాశం ఉందని పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో పెన్షనర్ల జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వం మధ్య పెరిగిన దూరాన్ని ముఖ్యమంత్రి గమనంలోకి తీసుకొని వచ్చే నెల రెండో తారీఖున ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపటానికి ముందుకు వచ్చారని అన్నారు. ముఖ్యంగా సెప్టెంబర్ మాసంలో హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కారానికి నోచుకునే అవకాశం ఉందన్నారు. కాగా సమాజంలో పెన్షనర్లకు మునుపటికంటే గౌరవం పెరిగింది అన్నారు. సామాజిక సమస్యలను పరిష్కరించటానికి పెన్షనర్లు కూడా అనేక కార్యక్రమాలు చేపడుతుండటం ఇందుకు కారణం అన్నారు. నిర్మల్ జిల్లాలో బాల్య వివాహాలను రూపుమాపటానికి పెన్షనర్ల సంఘం నిరక్షరాశులను చైతన్యవంతం చేసే కార్యక్రమం చేపట్టిందన్నారు. పెన్షనర్ల సంఘం పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. ఆర్థిక భారం లేని ఉద్యోగుల న్యాయమైన కోర్కెల పరిష్కారానికి ముఖ్యమంత్రి సుముకత వ్యక్తం చేసినట్లు తెలిపారు. పాత పెన్షన్ విధానం కొనసాగించటానికి పెన్షనర్ల సంఘం కృషి చేస్తుందన్నారు. జన్మదిన వేడుకల వల్ల పెన్షనర్లలో సంతోషం వెల్లి విరుస్తుందని వెల్లడించారు. హుజూర్నగర్ డివిజన్ సీనియర్ సిటిజెన్ల ప్రధాన కార్యదర్శి ధర్మోరి వెంకటేశ్వర్లను







సన్మాన పత్రం, శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో వృద్ధుల సమస్యలను పరిష్కరించడంలో పలువురి ప్రశంసలు అందుకున్నందుకుగాను ఆయనను పెన్షనర్ల సంఘం ఘనంగా సత్కరించింది. అలాగే ఆగస్టు మాసంలో జన్మించిన వారందరికీ సంఘం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించింది .సమావేశానికి మండల సంఘం అధ్యక్షులు చెన్న సోమయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో పెన్షనర్ల సంఘం నాయకులు బొల్లు రాంబాబు, అంకతి అప్పయ్య, కొప్పుల వీరారెడ్డి, దేవన్న ఎం ఎస్ ఎన్ రాజు, పారుపల్లి చంద్రశేఖర్, కెవిఎన్ మూర్తి, ధర్మారి వెంకటేశ్వర్లు, ముక్కా మధు, తాటి ప్రభాకర్ రెడ్డి, విజయ మేరీ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాక మేరు కుల మటంలో ప్రత్యేక పూజలు చేసిన పిఆర్వో ఆదిమూలం సురేష్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీ జటగిరి శంకర దాసమయ్య స్వామి వారి మేరు మఠం ఆలయంలో శివుడికి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిఆర్వో ఆదిమూలం సురేష్ ఈ సంధర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలంతా ,మేరు కుల బంధువులాంత సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఆదిమూలం వీరస్వామి , ది కొండ వెంకటేశం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక స్వామికి ప్రత్యేక పూజ లో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందించిన తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి... కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్.. విజయ్ కుమార్

**జనసముద్రం న్యూస్ ఆగస్టు29**



రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం చెక్కలోని కూడ గ్రామంలో శ్రీ వినాయక స్వామి వారికి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పాల్గొని అన్న ప్రసన్న తీర్థ ప్రసాదాలు అందించారు తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్...విజయ్ కుమార్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని పంటలు బాగా పండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఆ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. పూజ అనంతరం గ్రామస్తులతో భక్తిశ్రద్ధలతో భజన ఆట పాటలతో ఎంతో వైభవంగా కోలాటంలో పాల్గొనడం జరిగింది.

# రామ్ సేన యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన అన్నదాన కార్యక్రమం.

**జనసముద్రం న్యూస్ 30, ఆగస్ట్ 2025 ఎల్కతుర్తి మండలం.**



ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలో విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రామ్ సేన యూత్ ఆధ్వర్యంలో శ్రీ పశుపతినాథ్ దేవస్థానం అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి వేదమంత్రాలతో కుంకుమార్చన,అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



విగ్నేశ్వర నవరాత్రులు సమాజ హితం గురించి సమాజాన్ని ఏకం చేయడం భక్తి భావం పెంపొందించడం ద్వారా సమాజం మంచి కోసం నవరాత్రి ఉత్సవాలను వేడుకలను ప్రజలందరినీ ఏకం చేయడానికి భక్తి భావంలో ముందుకు తీసుకెళ్లడానికి హిందూ ధర్మాన్ని తెలుసుకుని ఆచరించడానికి గొప్పదైనటువంటి వేడుక శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి వేడుకలు అని ఈ ఉత్సవములను రామసేన యూత్ సభ్యులు విగ్నేశ్వర విగ్రహము ధాత అంబాల రాహుల్ తెలియజేశారు. విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో అన్నదానాన్ని అంబాల పూజిత అందించారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చరణ్,తిరుమల్, సామ్రాట్, లక్కీ, విజయ్, తరుణ్, ఠాగూర్, రాఖీ, సిద్ధూ, సుదర్శన్, అభిలాష్, రాంబాబు, భిక్షపతి, నారాయణ, బాబు, వేణుగోపాల్, దీప, సౌందర్య, మరియమ్మ, కోమల, సంపూర్ణ, నవ్య, సుమ, మౌనిక, కల, ఇంద్ర, ప్రణీత, లచ్చవ్వ, ఖుషి, స్నేహిత, శ్రీజ కాలనీవాసులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొని ముక్కులు చెల్లించుకొని అన్న ప్రసాదాన్ని స్వీకరించి విజయవంతం చేశారు.

# సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29:**



జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ వైద్య విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జైపూర్ మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు, వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. సిహెచ్ చిరంజీవి హాజరయ్యారు, ఈడి. సిహెచ్. చిరంజీవి మాట్లాడుతూ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ వైద్య విభాగం ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు, ప్రజల సంక్షేమానికి సింగరేణి సంస్థ కట్టుబడి ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, వైద్యాధికారి రవీందర్, సీనియర్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రతిభ పాల్గొన్నారు

# షాబాద్ మండలంలో రైతుల ధర్నా ఎరువుల కొరతపై ఆగ్రహం

**రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం %-% జనసముద్రం న్యూస్ (ఆగస్టు 29):**





షాబాద్ మండలంలో రైతులు ఆందోళనకు దిగారు. పంటల సాగు సమయంలో ఎరువులు అందుబాటులో లేకపోవడం రైతులలో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. సోమవారం ఉదయం నుంచి షాబాద్ మండల కేంద్రంలో రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. "రోజూ ఎరువుల దుకాణాల వద్ద పడిగాపులు కాస్తున్నాం, అయినా ఎరువులు దొరకడం లేదు. ఇలా కొనసాగితే పంటలు నాశనం అవుతాయి" అని రైతులు వాపోయారు. రైతులు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. "ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఇంతటి పరిస్థితి మేమెప్పుడూ చూడలేదు" అని వారు అన్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ధర్నాలో పాల్గొన్న నాయకులు చాంద్ పాషా,మండల్ కో ఆప్షన్ సభ్యుడు సూద యాదయ దర్శన్ శేఖర్ ల రాజు గౌడ్ , గోపాల్ , లి మాట్లాడుతూ, రైతుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం మండలంలో ఎరువుల సరఫరా సక్రమంగా లేకపోవడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది.

# నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు తయారు చేసే ముఠా అరెస్ట్

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 29**

మహబూబాబాద్ జిల్లాలో నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు తయారు చేసి రైతులను మభ్యపెట్టి, లోన్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న ముఠాను అరెస్టు చేసిన మహాబూబాబాద్ జిల్లా పోలీసులు . కురవి మండల కేంద్రంలో ఈ ముఠా రైతులకు నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసి, ఒక్కో పాస్‌బుక్‌కి రూ. 10,000 వసూలు చేసి, వివిధ బ్యాంకులలో లోన్లు ఇప్పిస్తున్నట్లు తిరుగుతున్న ముగ్గురు నిందితులను మహబూబాబాద్ జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగింది.

## స్వాధీనం చేసిన వస్తువులు:

రెండు కంప్యూటర్లు రెండు ప్రింటర్లు ఒక ల్యాప్‌టాప్ 16 నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు

నిందితుల వివరాలు: మూడ్ బాలాజీ, తండ్రి పేరు రాజు, వయసు: 35 సంవత్సరాలు, కులం: ఎస్టి లంబాడా, వృత్తి: వ్యవసాయం, గ్రామం మచ్చ్యా తండా, కురవి బానోత్ హరికిషన్, తండ్రి పేరు చంద్రు, వయసు: 45 సంవత్సరాలు, కులం: ఎస్టి లంబాడా, వృత్తి: వ్యవసాయం, గ్రామం కస్నా తండా, అమంగల్ మండలం బానోత్ వర్జన్, తండ్రి పేరు దేవి సింగ్,



వయసు: 36 సంవత్సరాలు, కులం: ఎస్టి లంబాడా, వృత్తి: వ్యవసాయం, గ్రామం ఓబ్లాపురం గ్రామం, జాఫర్‌గడ్ మండలం. వివరాల్లోకి వెళితే: ఈ ముఠా రైతులకు "మీకు ఎక్కువ లోన్ ఇప్పిస్తాం, కానీ ఖర్చు అవుతుంది" అని చెప్పి, ఒక్కో పాస్‌బుక్‌కు రూ. 10,000 తీసుకొని నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు తయారు చేసింది. వీటి ఆధారంగా యూనియన్ బ్యాంక్, కురవి బ్రాంచ్‌లో ఒకరికి యూనియన్ బ్యాంక్, డోర్నకల్ బ్రాంచ్‌లో ఆరుగురికి యూనియన్ బ్యాంక్, మహబూబాబాద్ బ్రాంచ్‌లో ఒకరికి కెనరా బ్యాంక్, మహబూబాబాద్ బ్రాంచ్‌లో ముగ్గురికి ఇలా మొత్తం రూ. 16,90,000/- విలువైన లోన్లు మంజూరు అయ్యేలా చేశారు దొంగ పాస్ పుస్తకాల కేసును..



సుమోటోగా బుక్ చేసి విచారణ జరిపి నిందితులను అదుపులోకి తీసుకున్నాం,ఇంకా కొంతమంది నిందితులు పరారీలో ఉన్నారు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది, ఈ ముఠాతో సంబంధం ఉన్న మిగతా వారిని కూడా అరెస్టు చేస్తామని డి.ఎస్.పి తిరుపతి రావు గారు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ సర్వయ్య సిసిఎస్ ఇన్స్పెక్టర్ కురవి ఎస్సై సతీష్ ,సిబ్బంది పాల్గొన్నారు

# పంప్ హౌస్ సందర్శించిన సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈ డి,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29:**

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. సిహెచ్. చిరంజీవి జైపూర్ మండలంలోని షెట్పల్లి వద్ద గల వన్ టిఎంసి పంప్ హౌస్ ను శుక్రవారం రోజున తనిఖీ చేశారు, పవర్ మేక్ ఇంజనీర్, పంప్ హౌస్ ఆపరేటర్లకు వన్ టిఎంసి పంప్ హౌస్ కు సంబంధించిన తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలను సలహాలు సూచించారు



# బీబీనగర్ పెద్ద చెరువు అలుగుకు సొంత నిధులతో మరమ్మత్తులు చేయించిన గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.29) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ చెరువు కట్ట మరియు అలుగులో ఉన్న కంప చెట్లు,చెత్తను సొంత నిధులతో జెసిబి ద్వారా తొలగించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలోఎంపీడీవో శ్రీనివాసరెడ్డి,ఇరిగేషన్ ఎఇ,కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్,మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,పంజాల ధనంజయ గౌడ్,నారగోని మహేష్ గౌడ్,ముదిరాజ్ సంఘం నాయకులు వెంకటేష్ ముదిరాజ్,నరసింహ ముదిరాజ్,ఎండి హాజీ,ఎండి మోయిన్,శివ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణను పచ్చని వనలతో కూడిన రాష్ట్రంగా చేద్దాం......

- **హరిత మిత్ర అవార్డు గ్రహీత ధైద వెంకన్న..........**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 29**

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మ పేరుతో ఇప్పటివరకు 10వేల మొక్కలు నాటము. ఫోన్ కొట్టు కింది మొక్కలు పట్టు కార్యక్రమంలో ఫోన్ చేసి మొక్కలు కావాలి అని అడిగిన వెంటనే మొక్కలు ఇస్తున్నారు దానిలో భాగంగానే తన క్లాస్ మెంట్ అయిన నెల్లికుదురు కు చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మల్యాల



నర్సయ్య ఫోన్ చేసి మొక్కలు కావాలి అనగానే నెల్లికుదురుకు వెళ్లి మామిడి.నేరేడు.మందరం.షో అన్ని కలిపి 20 మొక్కలు వారి ఇంటి ఆవరణంలో శుక్రవారం మిగిత క్లాస్ మెట్స్ తో కలసి మొక్కలు నాటరు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.....పర్యావరణ పరిరక్షణ కోసం అందరు కలిసి మన బాధ్యతగా రాబోయే భవితరాల కోసం మొక్కలు నాటినట్లు అయితే తెలంగాణను పచ్చని వనలతో కూడిన రాష్ట్రంగా చేయవచ్చని తెలిపారు.ప్రకృతి విద్వంసం ముందు పేదవాడైన.కోటీశ్వరుడిన ఎవ్వరైనా సమానమేనని తెలియజేస్తూ ఇలాంటి విద్వంసం నుంచి మానవులు క్షేమంగా ఉండాలి అంటే ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి. ప్లాస్టిక్ కవర్లును ని.జల కాలుష్యం కూడా పాడాలి.చెట్లను నరకడం ఆపి చెట్లను పెంచాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బత్తిని నవీన్.సిలివేరు శ్రీను పోటుగంటి ఉప్పలయ్య లు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట: ఆగష్టు 29 :**



పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అశ్విని మాట్లాడుతూ.. మన దేశంలో ప్రతి సంవత్సరం ఆగష్టు 29న ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ధ్యాన్ చంద్ కి హాకీ మాంత్రికుడు, దిగ్గజ ఆటగాడు అనే పేర్లున్నాయని గుర్తు చేశారు. ఆయన సాధించిన అద్భుత విజయాలు దేశవ్యాప్తంగా ఉన్న అథ్లెటిక్స్, క్రీడా ప్రోత్సహితులకు స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా ఉత్సాహంగా పాల్గొనాలని, ఒక ధ్యాన్ చంద్ లా ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. క్రీడలు శరీర దృఢత్వాన్ని, మనోధైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల జోనల్ ఎ జి ఎం అరవింద రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, అకాడమిక్ డీన్ సుధీర్, ప్రైమరీ ఇంచార్జి శైలజ, పి పి టి ఇంచార్జి అశ్విని, పి ఈ టి రమేష్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తించాలి..!!

- **సుధీర్ రామ్నాథ్ కేక కేకన్..**
- **పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 29**

మహబూబాబాద్ జిల్లా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ కోరారు.వార్షిక తనిఖీల్లో భాగంగా నెల్లికుదురు పోలీస్ స్టేషన్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. తొలుత నెల్లికుదురు పోలీసు స్టేషన్ కు చేరుకున్న ఎస్పీకి పోలీస్ అధికారులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అక్కడ విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంలో ఎస్పీ స్వయంగా మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. పనిచేసే పరిసర ప్రాంతాలు పోలీస్ స్టేషన్ ఆవరణ శు



భ్రంగా ఉంచుకోవాలని కోరారు. నెల్లికుదురు పిఎస్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని, శాంతిభద్రతల విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు. అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. గ్రామాలకు సంబంధించిన విపిఓలు రెండు మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలని సూచించారు.గణేష్ మండపాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు, కమిటీల సహకారంతో నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని,గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలన్నారు, పోలీస్ స్టేషన్ వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐ లను ఆదేశించారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, సీసీటీఎన్ఎస్ ఆన్లైన్ డాటా ఏరోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలని, జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలన్నారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసెబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించుకుని పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో డీఎస్పీ క్రిష్ణ కిషోర్ , డిసిఆర్బి సీఐ సత్యనారాయణ , సీఐ టీ గణేష్ , ఎస్ఐ సిహెచ్ రమేష్ బాబు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ఆహ్వానం

- **డాక్టర్. ఏ.ఎస్. రావు నగర్ ధార్మిక సంఘం నాయకులు**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.29) జనసముద్రం న్యూస్**



ఉప్పల్ నియోజకవర్గంలోని డా. ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ ధార్మిక సంఘం నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నవంబర్ 2వ తేదీన డా. ఏ.ఎస్. రావు నగర్‌లోని హనుమాన్ దేవాలయంలో నిర్వహించనున్న సామూహిక కోటి దీపోత్సవ పూజల ఏర్పాట్లపై ఎమ్మెల్యేతో చర్చించారు.పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆశీర్వచనాలు అందించాలని నేతలు ఎమ్మెల్యేను కోరారు.సంఘం తరపున నాయకులు కోటి దీపోత్సవ పూజల ప్రాముఖ్యతను వివరించారు.ప్రతి సంవత్సరం ఈ పూజలలో వేలాది మంది భక్తులు పాల్గొంటారని,ఈసారి కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సంఘ నాయకులను అభినందిస్తూ,ప్రభుత్వ స్థాయి నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,భార్గ రామారావు,కాసం మహిపాల్ రెడ్డి,మురళి పంతులు,సిహెచ్.కృష్ణారావు,కృష్ణమూర్తి,నర్సింగ్ రావు,చంద్ర కుమార్,మల్లికార్జున్ రావు,సూర్య ప్రకాష్,సూర్య నారాయణ,శివ,సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కష్టాలను తీర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ

- **పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...**
- **పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం..**
- **ఎమ్మెల్యే డా మురళీ నాయక్**

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 29**

మహాబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనారోగ్యానికి గురైన వారికి ఎల్బీసి తో ఆసరాగా నిలుస్తున్న ఎమ్మెల్యే డా మురళీ నాయక్ 9 రోజుల్లోనే 9వేల కోట్ల పైగా రైతు భరోసా నిధులు విడుదల చేసిన గత కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదే. ఆపదలో అన్న నేనున్నానంటూ ముఖ్యమంత్రి సహాయనిధితో నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే డా మురళీ నాయక్ కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా



భూక్యా మురళీ నాయక్ పేద ప్రజల కష్టాలను గుర్తించి, వారి సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా మురళీ నాయక్ తెలిపారు.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసముద్రం మండలం, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ పట్టణం, గూడూరు మండలం,ఇనుగుర్తి మండలాల పరిధిలోని 67మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 67లక్షల 7వేల 772 రూపాయల విలువ గల చెక్కులను అలాగే 27 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు 7లక్షల 20వేల 220 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు... రాష్ట్ర ప్రభుత్వం పై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతున్న పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆదాయనికి మించి ఖర్చులు ఉన్నా కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలు పండించే రైతులకుక్వింటాకు 500 బోనస్, ఇటీవల ఎకరానికి 12వేల రూపాయల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ కావడం జరిగిందన్నారు... ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ ఎన్నికల ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ పై సమీక్ష సమావేశం

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.29) జనసముద్రం న్యూస్**



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల 2025 ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ తదితర అంశాలపై అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు,ఇంచార్జ్ డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.జిల్లాలోని 17 మండలలు 427 గ్రామపంచాయతీలు 3704 వార్డులకు సంబంధించిన ఓటర్ లిస్ట్ లు రడిచేయడం జరిగింది.వాటిని పరిశీలించిన తర్వాత అభ్యంతరాలు ఉంటే తెలుపగలరని కలెక్టర్ కొరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత రెడ్డి,టౌన్ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్,సిపిఐ జిల్లా కార్యదర్శి ఏశాల అశోక్,ఎండి ఇమ్రాన్,బిజెపి జిల్లా నాయకులు చంద మహేందర్ గుప్తా,అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

# దేశభాషలందు తెలుగు లెస్స

-తెలుగు భాషా చాలా గొప్పది.
-అమ్మలాంటి భాష, కమ్మని తీయని ,తేటైనభాష తెలుగు భాష.
-గిడుగు, ధ్యాన్చంద్ చిత్రపటాలకు ఘన నివాళులు.
-ఆంగ్ల భాష ను అవసరమైన మేరకే ఉపయోగించుకుందాం.

కుందుర్పి, ఆగస్టు 29,జన సముద్రం:

మన దేశంలో ఎన్ని భాషలు ఉన్నా దేశభాషలందు తెలుగు లెస్స తెలుగు జాతి గొప్పదనం చాలా గొప్పదని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, తెలుగు ఉపాధ్యాయుడులు పేర్కొన్నారు.

శుక్రవారం మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవంను ప్రధానోపాధ్యాయులు , బి సి తిమ్మప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలత జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా క్రీడాకారుడు, ధ్యాన్చంద్, తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు, గిడుగు వెంకట రామమూర్తి, జయంతి సందర్భంగా వారు ఇరువురు చిత్రపటాలకు ఉపాధ్యాయులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. గిడుగు గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకొచ్చిన వ్యవహారిక భాషా ఉద్యమ మూల పురుషుడున్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలుగు వెలసిన వాళ్లతో తెలుగుతోనే మాట్లాడుదాం, అది మన స్వభిమానానికి గుర్తు తెలుగువారిగా పుట్టినందుకు గర్విద్దాం అన్నారు. ఆంగ్ల భాషను అవసరమైన ఉపయోగించుకుందాం అని వివరించారు. ఈ కార్యక్రమం తల్లి తండ్రుల కమిటీ ,వైస్ చెర్మెన్, పద్మక్క,మారుతి సమక్షంలో కొనసాగింది. క్రీడా ప్రాముఖ్యత ,తెలుగు భాషా ప్రాముఖ్యాన్ని నిశితంగా వివరించారు. క్రీడలు మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయని, క్రీడలను ఆడడం వల్ల మానసిక ప్రశాంతత, శరీరం దృఢత్వం, ఎందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. అదేవిధంగాభాషకూడా చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మన్న, జయశ్రీ,సుగుణ,నళిని, అనసూయ, జయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు న్యాయం జరిగేలా అంకితభావంతో పనిచేస్తాం.

- స.హ.చట్టం ప్రజా కరదీపిక నూతన కమిటీ ఎన్నిక
- ఆర్,టి,ఐ ,చట్టాన్ని సద్వినియోగం చేసుకోంటే వజ్రాయుధంలో దోహదం.

కుందుర్పి, ఆగస్టు 29,జనసముద్రం

సమాజంలో పేదలుకు అన్యాయం జరగకుండా న్యాయం కోసం జరిగేలా తాము అండగా నిలిచిన అంకితభావంతో పనిచేస్తామని నూతన ఆర్,టీ,ఐ నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు.

సమాచార హక్కు చట్టం, ఆర్టిఐ, మండల ప్రజా కరదీపిక నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆర్టిఐ నాయకులు పేర్కొన్నారు.

ఈ క్రమంలోనే స్థానిక ఆర్డిటి వాటర్ ప్లాంట్ కార్యాలయం సమీపంలో మండల సమాచార హక్కు చట్టం ప్రజా కరదీపిక నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తద్వారా కుందుర్పి సమాచారహక్కు చట్టం ప్రజా కరదీపికా నూతన కమిటీ ఎన్నిక గురించి వారు తెలిపిన వివరాలు ఇలా. మండల గౌరవ అధ్యక్షులు,బి కే ,గోపాల్, ఉపాధ్యక్షులు, బి,కోదండరాములు.,కె,ఈరన్న,మండల అధ్యక్షులు ,ఎం,జి, శ్రీనివాసులు,ఉపాధ్యక్షులు, ప్రకాష్,



కార్యదర్శి, బి, రంగస్వామి ,కె ,బిసలప్ప సహాయకార్యదర్శి,జాకి,కోశాధికారి,గూడీపూటి, గోవిందరాజులు,మహిళ విభాగ అధ్యక్షురాలు, కవిత ,గౌరవ సలహాదారులు ,జి, రామకృష్ణ 20 మంది నూతనకమిటీసభ్యులునుఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈసందర్భంగా నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ. ప్రభుత్వాలు 2005 సంవత్సరంలో సమాచార హక్కు చట్టాన్ని అమలు లోకి తీసుకొచ్చింది అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలులో అవినీతికి చోట లేకుండా, పారదర్శకతకు నిలిచేలా, ప్రజా పౌరుల సమాచారాన్ని గోప్యంగా ఉంచకుండా ,బహిర్గతం చేయాలని, ప్రభుత్వాల ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలలోపేదలకు అన్యాయం జరగకుండా అవినీతికి చెక్కు పెట్టి , న్యాయం జరగాలని ఉద్దేశంతో ఆర్టిఐ చట్టాన్ని అమలు చేశారన్నారు. ఈ చట్టం అమలుకై వామపక్ష పార్టీలు పోరాట ఫలితంగానే అప్పటి కేంద్ర , రాష్ట్ర పాలకులు ప్రభుత్వాలు,అమలు పరచారని గుర్తు చేశారు. తద్వారాఈ సమాచార హక్కు చట్టాన్ని కార్యచరణలో సంఘటితమైమనమందరందుర్వినియోగపరచకుం డాసద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనేఈచట్టాన్నిసక్రమంగావినియోగించుకుం టే అవినీతి , అక్రమాలను ఎండగట్టడానికి ప్రజల చేతిలో ఓ వజ్రాయుధములా దోహదపడుతుందని పేర్కొన్నారు. నూతన కమిటీ నాయకులు విధి నిర్వహణలో పేదలకు న్యాయం జరిగేలా అండగా నిలిచి, అంకితభావంతో పనిచేస్తామని, తమ పదికి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు కొనసాగుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో నూతన మండల కమిటీ, సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం,బాబు,ఎమ్మెల్యే అమిలినేనికి,ఓటేసినందుకు నియోజకవర్గ ప్రజలకు శాపంగా మారిన వైనం.

-బీటీపీ నీరు ఇవ్వడంలో ప్రజలకు పంగనామాలు.
-నాడు కాంట్రాక్టర్ నీవే... నేడు మా గొంచివారు నీవే ఎమ్మెల్యే.
-అర్ధంతరంగా అగిన కాలువ పనులు పునరుద్ధరణ పట్టదా.
-ప్రజలు కాలువ పనులు పై ఎమ్మెల్యే నిలదీసి ప్రశ్నించాలి.

కుందుర్పి, ఆగస్టు 29, జన సముద్రం:.

కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులకు బి టి పి సమాంతర కాలువ నీరు చెరువులకు సరఫరా కావాలంటే, నియోజకవర్గ ప్రజలు సూటిగా ప్రశ్నించాలని, ప్రతిపక్ష పార్టీగా తాను ప్రశ్నిస్తున్నామని అనంతపురం వైసిపి, మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త, తలారి, రంగయ్య సూచించారు. తద్వారా కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు, కుప్పం ఎమ్మెల్యే, నారా చంద్రబాబుఈ నాయుడులు ఆ నియోజకవర్గ ప్రజలు ఓటేసిన పాపానికి శాపంగా మారిందని ఆయన ధ్వజమెత్తారు.

ఈనేపథ్యంలోకళ్యాణదుర్గంప్రజలు దయతో ఎమ్మెల్యే అయినటువంటి సురేంద్ర బాబు కళ్యాణదుర్గం నియోజకవర్గానికి బిటిపి నీరు ఇవ్వకుండా పంగనామాలు పెట్టాడని తీవ్రంగా మండిపడ్డారు. గురువారం తొలత వైఎస్సార్సీపీ పార్టీ కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్, తలారి ,రంగయ్య వైసిపి నాయకుల ఆహ్వానం మేరకు శుభ కార్యక్రమానికి హాజరయ్యారు. మహాంతపురం,- బెస్తరపల్లి గ్రామాల మధ్య నుంచి రెండు కిలోమీటర్లు వరకు అర్ధాంతరంగా ఆగిన సమాంతర కాలువను ఆయన





వైసిపి నాయకులు ,కార్యకర్తలు సందర్శించి నిశితంగాపరిశీలించారు. అర్ధంతరంగా ఆగిపోయిన బీటికి సమాంతర కాలువ పనులు ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. ఫలితంగా

కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ను తూతూ మంత్రంగా తవ్వి పనులను పూర్తి చేయకుండా ఆ ప్రాంతాన్ని గాలికి వదిలివేసారని ఎద్దేవా చేశారు . అనంతరం ఈ సందర్భంగా తలారి, రంగయ్య విలేకరులతో మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా ,చంద్రబాబునాయుడుకుప్పానికి ఒకటే ముఖ్యమంత్రి కాదు అన్నారు , కళ్యాణదుర్గం నియోజకవర్గానికి గాని ఆయనే ముఖ్యమంత్రి మర్చిపోయినట్లున్నాడుని గుర్తు చేశారు, కుప్పం బ్రాంచ్ కెనాల్ కేవలం నాలుగు నెలలలోనే నీళ్లు ఇచ్చామని అని వీడియోల రూపంలో ప్రచారం చేస్తున్నారని చెప్పారు. నేను నేడు ఒకటే అడుగుతున్న మీకు కుప్పానికి నీళ్లు తీసుకుపోయేంత శ్రద్ధ నిన్ను గెలిపించినటువంటి కళ్యాణదుర్గ ప్రాంతానికి ఎందుకు నీళ్లు తీసుకురాలేక పోతున్నావుని వ్యాఖ్యానించారు . 2018 నుంచి కుందుర్పి బ్రాంచ్ కెనాల్, బీటిపి ప్రాజెక్టు కు జీడిపల్లి నుంచి నీళ్లు తీసుకుని వెళ్లే కాంట్రాక్టర్ నువ్వే కదా ఎందుకు ఈ పనులు చేయలేకపోయావు అని వివరించారు. అలాగే పైగా లైనింగ్ పనుల వల్ల అనంతపురం జిల్లా రైతులకు భూగర్భ జలాలలో పెరుగు కుండ చేసి ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులను కడుపు కొట్టినది వాస్తవం కాదా, ఇప్పుడైనా ఖచ్చితంగా బ్రాంచ్ కెనాల్ భూములు ఇచ్చిన రైతులకు భూ పరిహారం ఇస్తూ ,త్వరగా పనులు ప్రారంభించి కళ్యాణ్ దుర్గ ప్రాంత చెరువులోకి నీళ్ళు నింపాలని కూటమి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం బెస్తరపల్లి గ్రామంలో ఓ శీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ సద్వినియోగం చేసుకోండి

## కూటమి ప్రభుత్వం బిల్డింగ్ ఉన్న ప్రతి ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా సోలార్ ఏర్పాటు చేస్తుంది: చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్.

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి

చింతలపూడి బీబీ పట్టణంలోని లైన్స్ క్లబ్ లో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా గృహ వినియోగదారులు అతి తక్కువ విద్యుత్ బిల్లు చెల్లించాల్సి వస్తుంది అని, ఇంటి పై కప్పుపై కనీసం 10 చ.మీ/100 చ.అ స్థలంలో 1 కిలో వాట్స్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయడం ద్వారా తమ విద్యుత్ అవసరాలను స్వయంగా తీర్చుకోవచ్చు అని అన్నారు.ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేసి, ప్రజలకు లబ్ధి కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని" అన్నారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన




ద్వారా సౌరశక్తి వినియోగం పెరిగి, విద్యుత్ బిల్లు తగ్గించే అవకాశాలు ఉంటాయన్నారు. సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల ద్వారా అందరూ పర్యావరణ అనుకూలమైన శక్తిని ఉపయోగించి, విద్యుత్ వృథాను తగ్గించవచ్చు అని అన్నారు.

ఈ పథకం ద్వారా ప్రజల ప్రయోజనాలు పెరుగుతాయని, ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ప్రతి పథకాన్ని అమలు చేసే విధంగా మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఎలక్ట్రికల్ డిఈతో పాటు నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు మండల పట్టణ అధ్యక్షులు ద్వాక్రా సంఘాలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పించనుదారులు అర్జీలు తప్పనిసరిగా సమర్పించాలి




ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,ఆగస్టు 29:

నోటీసులు అందుకున్న పించనుదారులు తమ పించను పొందేందుకు తప్పనిసరిగా ఎంపీడీవో కార్యాలయంలో అర్జీలు సమర్పించాల్సిందిగా తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి నోటీసులు అందుకున్నవారు సమయానికి స్పందించి అర్జీలు ఇవ్వకపోతే భవిష్యత్తులో పించను పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని ఆయన హెచ్చరించారు. తమ అర్జీలు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించిన వారికి వచ్చే నెల ఒకటో తారీఖునే పించన్లు అందజేయబడతాయని ఆయన స్పష్టం చేశారు. నోటీసులు అందుకున్న పించనుదారులందరూ నిర్ణీత గడువులోపే తమ వివరాలు సమర్పించి ప్రయోజనం పొందాలని కోరారు.

ఈ విషయంపై గ్రామ స్థాయి నాయకులు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని బొబ్బిలిరాయుడు సూచించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను జయప్రదం చేయాలి

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 29:



ఒకటవ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు రాజంపేట పర్యటనను తెలుగుదేశం పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత గఫార్ రెహమాన్ శుక్రవారం ఒక ప్రకటనలు పిలుపునిచ్చారు

. పెన్షన్ పంపిణి కార్యక్రమాన్ని ప్రత్యక్షం గా ప్రారంభించేందుకు అయన ప్రత్యేకంగా సీఎం చంద్రబాబుఈ పర్యటన ఖరారు చేశారన్నారు. ఇప్పటికే దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయి. రాజంపేట నియోజకవర్గం లోని తెలుగుదేశం కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

ఈ పర్యటనపై గఫార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎక్కడికి వెళ్లిన అభివృద్ధి , సం క్షేమానికి ప్రాధాన్యం ఇస్తారని, రాజంపేటను తన పర్యటనకు ఎంచుకోవడం మన ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. రాజంపేట ప్రజల పట్ల ఆయనకున్న మమకారం అని చెప్పారు. ఈ పర్యటన వల్ల రాజంపేటకు మరిన్ని అభివృద్ధి పథకాలు వస్తాయని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటన ఖరారు కావడానికి రాజంపేట ఇంచార్జి చమర్తి. జగన్ మోహన్ రాజు గారి కృషి ఎంతో ఉందని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# గిడుగు స్ఫూర్తితో తెలుగు భాషా దినోత్సవం








ఆగస్టు 29 జనసముద్రం న్యూస్
జీలుగుమిల్లి ,పోలవరం ప్రతినిధి

దర్భగూడెం గ్రామంలోని సెయింట్ పీటర్ అండ్ పౌల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ ఎల్. అమల కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు గారికి నివాళులర్పించారు. తెలుగు ఉపాధ్యాయులు కొప్పుల వెంకన్న, ఉపాధ్యాయురాలు పి. పుష్పా మాట్లాడుతూ, గిడుగు పంతులు ప్రారంభించిన వ్యావహారిక భాషా ఉద్యమం వల్లే విద్యార్థులు సులభంగా విషయాలను అవగాహన చేసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు తెలుగు భాష ఆకృతంలో కూర్చుని వినూత్నంగా తెలుగు ప్రాముఖ్యతను తెలియజేయడం విశేషం. తెలుగు భాషను ప్రోత్సహించడంలో అందరూ తమ వంతు కృషి చేయాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.

# ఒంటిమిట్టలో రోడ్డు ప్రమాదం

## రామతీర్థం వద్ద లోయలో పడిన కారు-తృటిలో తప్పిన ఘోర ప్రమాదం



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 29:

ఒంటిమిట్ట చెరువు కట్ట రామతీర్థం వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కడపకు చెందిన శ్రీనివాసులు ఆయన కుమార్తె లాస్య స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చెన్నై నుండి కడపకు కారులో బయలుదేరినవారు ఒంటిమిట్టచెరువు కట్ట వద్ద రాగానే కారు అదుపుతప్పి రామతీర్థం వద్ద లోయలో పడింది. తృటిలో ఘోరప్రమాదం తప్పింది. విషయం తెలిసిన వెంటనే 108 సిబ్బంది నాగబాబు పైలెట్ విజయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను కాపాడారు

# జాతీయ క్రీడా దినోత్సవం సందర్బంగా సన్మాన వేడుక

అల్లూరి జిల్లా చింత పల్లి,జనసముద్రం న్యూస్
,జిల్లా ఇంచార్జి తేది ఆగస్టు 29



ఈరోజు తెలుగు భాష మరియు జాతీయ క్రీడ దినోత్సవల సందర్భంగా చౌడుపల్లి మహిళా మణులు స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ చౌడుపల్లి నందు పనిచేయుచున్న తెలుగు పండితులు బేరిబేడి సన్యాసిరావు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు బోండా శివకుమార్ కి సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మన మాతృభాష తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రస్తుతం భాషలో జరుగుచున్న మార్పులు గూర్చి వివరించడం దానితోపాటు క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడలు ప్రతి ఒక్కరికి మానసిక ఉల్లాసాన్ని శారీరక దారుఢ్యం కాపాడుకోవడానికి అత్యంత అవసరం అని నేటి ఒత్తిడి జీవితంలో క్రీడలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయని గ్రామస్తుడు జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు యు. వి. గిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నమ్మి సూర్యనారాయణ మరియు పీ. ఎస్. హెచ్. ఎమ్ తిలక్, ఏపీ సీపీఎస్సీ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, గ్రామ పెద్దలు కోరాబు కరణానిది, పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ హిమజ మహిళా సంఘం వరలక్ష్మి, పద్మ కుమారి, వసంత కుమారి, రమా కుమారి, లలిత మొదలగువారు పాల్గొన్నారు



# బలభద్రపురం గ్రామంలో కవల దూడల జననం

జనసముద్రంన్యూస్:బిక్కవోలు,ఆగస్ట్29:

తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం, బలభద్రపురం గ్రామంలో అరుదైన సంఘటన చోటు చేసుకుంది. రైతు గొలుగూరి ఆదిరెడ్డి కుమారుడు వెంకటరెడ్డికి చెందిన దొడ్ల సావిడిలో ఆవు కవల దూడలకు జన్మనిచ్చింది.

గ్రామస్థులు ఈ సంఘటనను ఆశ్చర్యంగా చూస్తూ,శుభసూచకంగా భావిస్తున్నారు.ఆవు,కవలదూడలు సురక్షితంగా ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ అరుదైన దృశ్యాన్ని చూడడానికి గ్రామ ప్రజలు పెద్దఎత్తున వచ్చి ఆసక్తిగా చూస్తున్నారు.

## స్త్రీ శక్తి" ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవ సభ కు తరలి వెళ్ళిన జ్యోతి కిషోర్

జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగస్టు 29:

మహిళలకు ఏపీ లో ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసిన సందర్భంగా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపేందుకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో గల ఆర్&బి బంగ్లా ఎదురుగా ఏర్పాటు చేసిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవ సభ కు మాచర్ల మున్సిపల్ వైస్ ఛైర్మన్ కలివెల జ్యోతి కిషోర్ మరియు పలువురు టీడీపీ మహిళా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళటం జరిగింది.





## ఏ పిటీఎఫ్. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ పెడరేషన్, ఏకగ్రీవ ఎన్నిక



జనసముద్రం న్యూస్, ఆగస్టు 29

అల్లూరి జిల్లాలో గిరిజన భవనంలో ఏ పి టి ఎఫ్ కార్యకర్తలు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా జి. సత్యనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వ్యవహరించారు. అధ్యక్షులు కాకరి చందర్రావు, ప్రధాన కార్యదర్శిగా మహేష్. మిగతా కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా. వంజరి రాజేశ్వరి, సులభం సత్యనారాయణ,
కార్యదర్శులుగా బే రా సత్యవతి, పి. అచ్యుత్, పి. ప్రసాద్, జి. కామేష్, కార్యవర్గ సభ్యులు గా దిబ్బ నాయుడు.ఈ కార్యక్రమం లో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేపూర్ శశి కుమార్, జోనల్ కార్యదర్శి గౌడు గంగరాజు, సీనియర్ కార్యకర్తలు కె.పుష్ప రాజ్ జి రాంబాబు జి కోటేశ్వరరావు పాత్రుడు, పాల్గొన్నారు. ఈ నూతన కార్యవర్గం సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిర్విరామంగా పోరాడే సంఘం ఏపీటీఎఫ్ అని ఎప్పుడు ఉపాధ్యాయుల మధ్యనే ఉంటూ పరిష్కారానికి కృషి చేస్తాదని, అన్నారు ప్రతి పాఠశాలలో కచ్చితంగా ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని ఉపాధ్యాయులపై యాప్, ల భారం తగ్గించాలని, ఉపాధ్యాయులను బోధ నేతర కార్యక్రమాలకు ఉపయోగించరాదని, పెండింగి లో ఉన్నటువంటి డిఏలు తక్షణమే మంజూరు చేయాలని, ఏకే కృత సర్వీస్ రూల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## స్త్రీ శక్తి" పథకంతో తిరుగులేని శక్తిగా ఆడబిడ్డలు : గొట్టిపాటి రవికుమార్

జనసముద్రంన్యూస్, కారంపూడి, ఆగస్టు 29 :

మహిళాసాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్టులో భాగంగా "స్త్రీశక్తి" ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవ సభ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో శుక్రవారం జరిగింది.

ఈ విజయోత్సవ సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

సుమారు పదివేల మంది మహిళలు ర్యాలీలో పాల్గొని సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

స్త్రీ శక్తి పథకం తో తిరుగులేని శక్తిగా ఆడబిడ్డలు




ఎదుగుతారని మంత్రి పేర్కొన్నారు.

## తెలుగు భాషా దినోత్సవం నిర్వహించిన ప్రిన్సిపల్ నయీం భాను




జనసముద్రం న్యూస్,మాచర్ల (రూరల్)ఆగస్టు 29:

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిగ్రీ గురుకుల కళాశాల, దక్షిణ విజయపురి, నాగార్జునసాగర్ లో గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినము "తెలుగు భాషా దినోత్సవం" సందర్భంగా కళాశాలలోతెలుగు విభాగం ఏర్పాటు చేసిన

ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ నయీం భాను అధ్యక్షత వహించారు.

ప్రిన్సిపల్ మాట్లాడుతూరామ్మూర్తి పంతులుగారి సేవలను కొనియాడారు. ఆంగ్ల భాషో పాధ్యాయులు భాషా మాట్లాడుతూ వృత్తి పరంగా ఆంగ్లం బోధించి నప్పటికీ తెలుగు భాషంటే ఇష్టమని విద్యార్థులు తెలుగు భాష అభివృద్ధికై చక్కగా తెలుగును అభ్యసించా లని సందేశాన్ని అందించారు.

తెలుగు అధ్యాపకులు డాక్టర్ రత్న శేఖర్ మాట్లాడుతూ తెలుగు భాష యొక్క ప్రాధాన్యతను, తెలుగు శాసనాల యొక్క ఆధారాలను వివరించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## చిన్న పర్లపాయి తండా లో వినాయకుని నిమజ్జనం లో పాల్గొన్న టీడీపీ నాయకులు





జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం,
వెల్దుర్తి మండలం, ఆగస్టు 29:

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోని ఉప్పలపాడు గ్రామ పంచాయతీ లో గల చిన్న పర్లపాయి తండా లో జరిగిన గణేషుని నిమజ్జన కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు యొనుముల కేశవరెడ్డి, నర్రా గురవారెడ్డి మరియు చిన్న పర్లపాయి తండా వాసులు పాల్గొన్నారు.

## రామాపురం మండలంలో పలు వినాయకుల విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి యువ నాయకుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి.

రామాపురం జనసముద్రం న్యూస్ ఆగస్టు 29

శుక్రవారం మధ్యాహ్నం మండలంలోని యానాదికాలనీ పాత రామాపురం గ్రామస్తుల ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసుకున్న వినాయక స్వామి విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి

ఈ కార్యక్రమానికి వెళ్లిన టిడిపి యువ నాయకుడికి కమిటీ సభ్యులుశాలువపూలదండలతో ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..





## శ్రీ అమిత్ బర్దర్, IPS, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలం లో గల గ్రామ పెద్దలతో సమావేశం

### గంజాయి సాగు, వ్యాపారంపై స్పష్టత: ఆరోగ్యంపై దుష్ప్రభావాలు వివరించడం జరిగినదిలి



జనసముద్రం న్యూస్, ఆగస్టు 29

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి అక్రమ సాగు, రవాణా మరియు వ్యాపారాన్ని నియంత్రించే లక్ష్యంతో, శ్రీ అమిత్ బర్దర్,( ఐ. పి. ఎస్.) సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ యొక్క నేతృత్వంలో నేడు జిల్లా పోలీసు కార్యాలయం, పాడేరులో "జి.కె వీధి మండలం లో గల గ్రామ పెద్దలతో" సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో గూడెం కొత్త వీధి మండలం యొక్క గ్రామ పెద్దలు, వైద్యాధికారి (DrugDeAddiction,Rehabilitation)పాల్గొన్నారు. సమావేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గంజాయి పెంపకం మరియు దాని అక్రమ రవాణా సమస్యలపై విస్తృతంగా చర్చించారు. SP వారితో సరళంగా మాట్లాడుతూ, గంజాయి సాగు చేయడం, దానిని రవాణా చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా తీవ్రమైన నేరం అని స్పష్టం చేశారు. ఈ అక్రమ వ్యవసాయం వలన కలిగే సామాజిక, ఆర్థిక నష్టాలనువివరించారు. యువతరం

ఈ మాదకద్రవ్యం వలన పతనమవుతుందని, ఇది కుటుంబ వ్యవస్థలను ధ్వంసం చేస్తుందని అవగాహన కల్పించారు. ఈ రకమైన నేరాలకు పోలీసులు కఠినమైన చర్యలు తీసుకుంటారని మరియు ఇలాంటి కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్న వారినికఠినంగానిర్భందించబడుతారనిహెచ్చరించారు.

ఈ సందర్భంగా, వైద్యాధికారి కూడా హాజరై గంజాయి సేవించడం వలన కలిగే హానికరమైన ఆరోగ్య ప్రభావాలను వివరించారు. మానసిక అస్తవ్యస్తత, జ్ఞాపకశక్తి క్షీణత, శ్వాసకోశ సమస్యలు, హృదయ సంబంధిత రుగ్మతలు, చిత్తవైకల్యం మరియు ఇతర గంభీరమైన దీర్ఘకాలిక వ్యాధులకు ఇది దారి తీస్తుందని

వారు వివరించారు. యువకులు మరియు కౌమారదశలో ఉన్నవారిపై ఇది ఎక్కువ ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని డాక్టర్ గుర్తు చేశారు

ఈ సందర్భంగా ఎస్. పి. మాట్లాడుతూ, గంజాయి సాగుకు బదులుగా ప్రభుత్వం అనుమతించిన ప్రత్యామ్నాయ పంటలు (ఉదా: కాఫీ, మిరియాలు, పప్పుధాన్యాలు,వరి)సాగుచేయడానికిప్రోత్సహించారు. ఇటువంటి పంటలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం, బీజాలు మరియు సాంకేతిక మార్గదర్శనంఅందుబాటులో ఉంటుందని తెలిపారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్నప్పుడు, దయచేసి స్థానిక పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్ లేదా 112 కి ఫోన్ చేయండి అని అర్థం కల్పించారు. సమాచారదాతిగుర్తింపు గోప్యంగా ఉంచబడుతుందని హామీ ఇవ్వబడింది.

ఈ సందర్భంగా జి. కె వీది.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, గంజాయి కి సంబంధించి ఎటువంటి కార్యకలాపాలు మా గ్రామల్లో జరగనివ్వమని, ఒకవేళ ఎటువంటి వివరాలు తెలిసిన తక్షణమే పోలీస్ అధికారులకు తెలియచేస్తామని, గ్రామంలో యువకులకు ఈ విషయాలపై అవగాహనా కార్యక్రమాలుజరిపిస్తామనిమాటఇస్తూతెలియపరిచారు

## అర్ధరాత్రి సైతం తలుపుతట్టిన కార్యకర్తలకు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్




జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు29

లింగపాలెం మండలం అన్నపనేనివారిగూడెం గ్రామ పంచాయతీకి చెందినటువంటి బొడ్డు విశ్వేశ్వరరావు కు బ్రెయిన్ స్ట్రోక్ రాగా,వారికి అత్యవసర చికిత్స చేయవలసి ఉండగా, ఏమి చేయాలో దిక్కుతోచని కుటుంబ సభ్యులకు నియోజవర్గంలో ఎవరు ఏ సమస్య తో వెళ్లిన తక్షణమే స్పందిస్తున్న శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ గుర్తుకు రావటం తోటే, సమయం చూడకుండా శాసన సభ్యుల వారి కార్యాలయం నకు వెళ్లగా,హుటాహుటిన వారి దగ్గరికి వెళ్లి ఏమైంది, ఈ టైంలో వచ్చారు?అని వివరాలన్నీ అడిగి తెలుసుకుని సెకను ఆలోచించకుండా వెంటనే ఆపరేషన్ కోసం రు.615400/ విలువ గల లోక్ లెటర్ తక్షణమే ఇవ్వటం జరిగింది. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు,ఆయనకు కార్యకర్తల పట్లచూపినటువంటిఈప్రేమపట్లమంత్రముగ్ధులమయ్యము ఇటువంటి ఎమ్మెల్యే మన నియోజకవర్గం నకు ఉన్నందుకు చాలా ఆనందపడుతున్నాము, అని ఆనంద భాష్పలతో కృతజ్ఞతలు తెలియజేసారు, అన్నపనేని వారి గూడెం గ్రామ నాయకులు, కార్యకర్తలు అందరూ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## గంగమ్మ ఒడిలోకి చేరిన గణనాథలు.

- -విజ్ఞానానికి ప్రతిరూపం విఘ్నేశ్వరుడు.
- -మూడు రోజులగా కొనసాగిన విశేష పూజలు.
- -భక్తిశ్రద్ధలతో, నియమనిష్టితో ముగిసిన పర్వదినం.
- -నేటితో నిమజ్జనం కార్యక్రమం పూర్తి.
- -ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు..

కుందుర్పి, ఆగస్టు 29 జనసముద్రం న్యూస్:

మండల కేంద్రంమైన కుందుర్పి తో పాటు వివిధ గ్రామాలలో కుంటలులోగంగమ్మ ఒడిలోకి శుక్రవారం గణనాథలు చేరినాయి.

గతమూడు రోజులుగా వినాయక చవితి సందర్భంగా వేడుకలను కుందుర్పి వివిధ గ్రామాలలో భక్తాదులు, ఆ గ్రామస్తులుచే భక్తిశ్రద్ధలతో నియమనిష్ఠతో విఘ్నేశ్వరుడు మంటపాలులో కొలువుదీరిన గణపతికి వేద పండితుల మంత్రోచ్చరణ నడుమ విశేష పూజలు చేపట్టారు. జై గణేశకు పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలోనే వినాయకుడిని వివిధ రకాల పూలమాలతో సుందరంగా అలంకరించారు. స్వామివారికి ట్రాక్టర్ వాహనంలో అధిష్టింపజేశారు. గ్రామంలో మంటపాల నుంచి ప్రధాన వీధుల గుండా నిమజ్జనం ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. భక్తులు గ్రామస్తులు జై బోలో గణేష్ కి జై, గణపతి అబ్బ ఒరియా అంటూ యువకులు నినాదాలు చేస్తూ, పెద్ద ఎత్తున బాణసంచా పేలుస్తూ, కోలహలంగా కేరింతల కొడుతూ వుత్రాలు డ్రమ్స్ , తప్పెట్లు మోదతో నృత్యాలు చేయడం చూపర్లను విశేషం అలరించింది. ఈ క్రమంలోనే భక్తాదులు స్వామి వారిని సందర్శించి తమను చల్లగా దీవించాలని



చివరి సారిగా స్వామి అనుగ్రహం పొందారు. అనంతరం తీర్థప్రసాదాలును స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొని వినాయకుడిని గ్రామ చివరన వెలసిన నీటికుంటలో వదిలారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కుందుర్పి, ఏ,ఎస్ఐ ,రమేష్ ఆధ్వర్యంలో గట్టి భద్రత ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో భక్తదులు పాల్గొన్నారు.

## వినాయకునిపూజ కోసంపురోహితు (పూజారి)ని బైక్‌పై బలవంతంగా తీసుకు వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించిన పురోహిత సంఘం.

జనసముద్రం న్యూస్ ఆగస్టు 29 బ్యూరో చీఫ్

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో ముందు తమ వినాయకుడి దగ్గర పూజ చేయాలని పురోహితుని ( పూజారి కోసం )పోటీ పడ్డ రెండు గ్రూపుల లో ఒక గ్రూపు వారు పూజారిని బైక్‌పై బలవంతంగా తీసుకు వెళ్లడం పద్ధతి కాదని భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ పేర్కొన్నారు. గణపతి నవరాత్రులు లోక కళ్యాణ కోసం భక్తి శ్రద్ధలతో చేసుకోవాలని అందుకు విరుద్ధంగా తమ మెహర్బానీ కోసం పురోహితులపై దౌర్జన్యం చేసి తీసుకు వెళ్ళడం మంచి సంప్రదాయం కాదని పు రోహిత సంఘం వారు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పెద్దవారైనా



ఈ సంఘటన ను ఖండించి సమయస్ఫూర్తిగా



వ్యవహరిస్తే బాగుండేదని పురోహితులు తెలిపారు.

## వినాయక మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం - పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఆగస్టు.29)జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో వినాయక మండపల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ

బస్టాండ్ ఆవరణలో మరియు జేసీబీ అడ్డా పైన అన్న ప్రసాద వితరణ చేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ,అన్ని దానల్లో గొప్ప దానం అన్న దానం అని,ఈ సందర్భంగా తెలుపుతూ పేద మధ్య కుల మత బేధలకు అనుగుణంగా అతి పెద్ద పండుగగా



భక్తులు ప్రతి వాడాలో గణేశుని విగ్రహాన్ని ప్రతిష్ట చేసి,భక్తి శ్రద్ధలతో పూజిస్తారాని,వచ్చి పోయే భక్తులకు నవరాత్రులో ఒక రోజు అన్నప్రసాదం పెట్టి ఎంతో మంది కడుపు నింపుతారని,ఇంతటి మహా కార్యక్రమంలో నేను పలుపంచుకోవడం ఎంతో



సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,కడుపొల్ల రాజు,గోవర్ధన్ రెడ్డి,ఉపేందర్,సురేష్,కిషోర్,బాను,చందు,భక్తులు,ప్రజలు,మండపంనిర్వాహకులుతదితరులుపాల్గొన్నారు.

# అఖండ అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న కూటమి నాయకులు.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 29 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారక తిరుమల గ్రామం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో లక్ష్మీ గణపతి స్వామి వారి 2 వ వార్షికోత్సవం పురస్కరించుకొని సందర్భంగా అఖండ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పిలుపు మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకి దగ్గరుండి వడ్డించారు.

ఈ కార్యక్రమంలో సుమారు 2500 మంది భక్తులు పైగా అన్న ప్రసాదం స్వీకరించారని కమిటీ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ద్వారకా తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు మొగతడకల శ్రీనివాస రావు, గ్రామ సర్పంచ్ శ్రీమతి కుంటం స్వర్ణలత ,మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, టౌన్ టీడీపీఅధ్యక్షులు పాకనాటి శేషుబాబు,టౌన్ జనసేన అధ్యక్షులు కోట అంజిబాబు,టౌన్ టీడీపీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళు,టౌన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు,గ్రామ పార్టీ నాయకులు, మొగతడకల ఓం ప్రకాష్,గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 29 :**

గంగారం మండలం మడ గూడ ఆశ్రమ పాఠశాలలో జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి మహనీయుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని నివాళులు అర్పించి స్మరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దనసరి రాం మూర్తి మాట్లాడుతూ.ప్రసిద్ధ భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ 1905 ఆగస్టు 29 న ఉత్తరప్రదేశ్ లో జన్మించి 1921లో ఆర్మీ లో చేరాడని హకి క్రీడలో మన దేశానికి 3సారు స్వర్ణ పతకాలు సాధించిన ధ్యాన్ చంద్ ను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత.విద్యార్థులు క్రీడలలో దేశం గర్వించే విధంగా సాధన చేయాలని సూచించారు.ఆగస్టు 29న వ్యావహారిక భాషా ఉద్యమానికి పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవాన్ని పిల్లల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.





ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దనసరి రాం మూర్తి పిడి ఈసం నాగేశ్వర్ రావు డిప్యూటీ వార్డెన్ జెజ్జరీ లక్ష్మి నర్సు ఉపాధ్యాయులు భద్రులాల్ అజంతా.వసంత.మొలకం లక్ష్మినర్సు సంతోష్ రమేష్ వెంకన్న రంజిత్ పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదానానికి మరియు గో సంరక్షణ కి విరాళం



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 29 ద్వారకాతిరుమల ప్రతినిధి.**


ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన మరియు గో సంరక్షణ ట్రస్టు కి సికింద్రాబాద్ వాస్తవ్యులు పద్మలత పరమేశ్వరన్ దంపతులు 10,02,232/-రూపాయలు విరాళముగా శుక్రవారం నాడు శ్రీ స్వామి వారి దేవస్థానం ఏఈఓ నటరాజు మరియు సూపరెన్టెంట్ కిషోర్ కి అందజేశారు.
అనంతరం దాతలకి బాండ్లను అందజేసి దేవస్థానం పండితులు దాతల పేర్లు పై ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనం అందించారు.

# చింతలపూడి మండలం తమ్మిలేరు రిజర్వాయర్ లోకి ఎగువనుండి వచ్చి చేరుతున్న వరదనీరు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు 29**

తమ్మిలేరు ప్రస్తుత నీటిమట్టం 348.15 అడుగులు
తమ్మిలేరు పూర్తిస్థాయి నీటిమట్టం 355 అడుగులు
తమ్మిలేరు లోకి ఎగువనుండి వస్తున్న ఇన్ ఫ్లో 5000 క్యూసెక్కులు
తమ్మిలేరు లోకి వరద నీరు భారీగా చేరడం తో దిగువకు 1000 క్యూసెక్కులు నీరు విడుదల చేసిన తమ్మిలేరు జలాశయం అధికారులు డి ఈ సీతారాం, ఏ ఈ కె. లాజర్ బాబు





# సెప్టెంబర్ 7న వెంకటేశ్వర స్వామి ఆలయం మూసివేత.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 29 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా వచ్చే నెల సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 12 : 30 గంటలకు మూసివేస్తామని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు .మరుసటి సోమవారం రోజు 8న ఉదయం ఆలయంలో పుణ్యావాచనం జరిపి 9:30 గంటల నుంచి భక్తులకు స్వామివారి సర్వ దర్శన భాగ్యాన్ని కల్పిస్తామని తెలిపారు. భక్తులందరూ గమనించాలని ఆయన కోరారు.

# యనమలవారిపల్లి లో వినాయకుని విగ్రహంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి యువ నాయకుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి.

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 29**



శుక్రవారం మధ్యాహ్నం మండలంలోని అనంతపురం గ్రామం యనమలవారిపల్లె గ్రామస్తుల ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసుకున్న వినాయక స్వామి విగ్రహంను సందర్శించి వారు ఏర్పాటు చేసుకున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి ఈ కార్యక్రమానికి వెళ్లిన టిడిపి యువ నాయకుడికి కమిటీ సభ్యులు శాలువ పూలదండలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడున్న గ్రామస్తులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నాడు.
ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు యనమల మదన్మోహన్, ఊరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వినాయకుని విగ్రహం దగ్గర ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి యువ నాయకుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 29**

శుక్రవారం ఉదయం మండలంలోని మద్దిరేవుల గ్రామం, హరిజనవాడ గ్రామస్తుల ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసుకున్న వినాయక స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి ఈ కార్యక్రమానికి వెళ్లిన టిడిపి యువ నాయకుడికి కమిటీ సభ్యులు శాలువ పూలదండలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడున్న గ్రామ మహిళలతో మాట్లాడి వారి సమస్యలు విని త్వరగా పరిష్కరించాలని నాయకులను కోరారు...

# ఘనంగా అన్నదాన కార్యక్రమం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 29 ద్వారకతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల స్థానిక చెరువు వీధి రాణి చిన్నమ్మరావు పేటలో గణపతి నవరాత్రులు 41 వ వార్షికోత్సవం పురస్కరించుకుని సందర్భంగా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .సుమారు మూడు వేల పైన భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు అని గణేష్ ఉత్సవ కమిటీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో మొగతడకల శ్రీనివాసరావు,మొగతడకల ఓం ప్రకాష్ చౌదరి, చిలుకూరి ధర్మారావు, చిలుకూరి శ్రీకాంత్, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నరు.







## నెహ్రూ నగర్ వినాయక లడ్డు, పంచ టవల్, చెరుకులు వేలంపాట 71000
## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తనయుడు విచ్చల నాగిరెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 29:**
లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూనగర్ నందు వినాయక నిమజ్జన కార్యక్రమంలో లడ్డు వేలంపాట జానకి నాగ సాయి 55 వేలకు పడగా, పంచ టవల్ సుంకర వెంకటరమణ వెంకటరమణ 9300
కట్టమీద శ్రీనివాసులు చెరుకులు 6700 మొత్తం వినాయక వేలం పాట 71000 చేరడం విశేషం వినాయక నిమజ్జనం కారణంగా ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి తనయుడు నిచ్చలనాగిరెడ్డి పాల్గొని భక్తులకు అన్నం వడ్డించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం





పార్టీ ఇంచార్జ్ యనమల మదన్మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి సేఫినాయక్, ఏ టు జెడ్ విశ్వనాథ, సోడి వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్ రెడ్డి, ధన కుమార్కావలిఆంజనేయులుకట్టమీదఆంజనేయులు సుంకర వెంకటరమణ జానా కీడు నాగసాయి, బాలు, గంటా సుదర్శన్, గణేష్, గంట నాగార్జున, ఉమాపతి, పొట్టి కాళ్ల వెంకటరమణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పంది వాగు పై బ్రిడ్జిని నిర్మించండి

**-చొప్పదండి లో శిథిలమైన తారు రోడ్ల ను పునర్ నిర్మించాలి**
**- సాగునీటి సమస్యలు తీర్చాలి**
**- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి మండలంలోని స్థానిక సమస్యలపై జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు చొప్పదండి మండల తహసిల్దార్ నవీన్ కుమార్ గారికి వినతిపత్రం సమర్పించారు. చొప్పదండి మండలంలోని ఏకైక వాగు పంది వాగు కొద్దిపాటి వర్షానికి ఉప్పొంగుతూ ఆర్నకొండ మీదుగా మండలంలోని వివిధ గ్రామాలైన రాగంపేట రేవెల్లి, పెద్ద కుర్మపల్లి దేశాయిపేట తదితర గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోవడంతో పాటు ప్రయాణీకులు ప్రమాదానికి గురై మృత్యువాత పడే అవకాశం ఉందని తక్షణం పంది వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని అర్నకొండ నుండి మల్యాల వెళ్లే రోడ్డు, రుక్మాపూర్ నుంచి కాట్నపల్లి, పునర్ నిర్మించాలని భూపాలపట్నం వెదురుగట్ట, చొప్పదండి మంగళపల్లి, రుక్మాపూర్ నుంచి చాకుంట వయా ఫకీర్ పేట, చాకుంటా నుంచి వెదురుఘట్ట, సమ్మక్క పల్లి నుండి ఆర్నకొండ రోడ్డు నిర్మించాలని కోరారు.
అదేవిధంగా వరద కాలువ నుంచి చొప్పదండి మండలంలోని మెట్ట ప్రాంతాలైన గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్య పల్లి చిట్యాలపల్లి మంగళపల్లి తదితర గ్రామాలకు కాలువల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, రేవేల్లి రాగంపేట మినీ ట్యాంక్ బండ్ రిపేరు చేయడమే కాకుండా, ఎల్లంపల్లి నీటితో రెవెల్లి రాగంపేట కుంటలు చెరువు లకు షష్ట నీటి సౌకర్యం కల్పించాలని వివిధ గ్రామాలలోని కాలువలను పునరుద్ధరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.
అర్నకొండ మరియు చొప్పదండి గ్రామాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయాలని లబ్ధిదారులు వర్షాలకు గూడు లేక నానా కష్టాలు పడుతున్నారని డబల్ బెడ్ రూములు పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం పూర్తిగా అడగంటి వర్షాలకు డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని నివారణ చర్యలు చేపట్టేలా పంచాయతీ అధికారులను ఆదేశించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.
కార్యక్రమంలో మండల ఇన్చార్జి మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొల్లగట్టయ్య, స్థానిక సంస్థల మండల కన్వీనర్ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, మావురం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసగరం అంజయ్య, గన్ను నరసింహారెడ్డి,
తాటికొండ కుమార్, జక్కుల శంకర్, అంజయ్య, గుండె వెంకటేష్, ఎడ్ల సురేష్, యముండ్ల రవి, శేఖర్, సింగసాని కనకయ్య, గొల్లపల్లి మునీందర్, దామెర మధుసూదన్ రెడ్డి, ఏనుగు దామోదర్ రెడ్డి, కుక్కల అంజయ్య, గుంట ఐలయ్య, కొమ్ము రమేష్, మడ్డి పరశురాములు, గంగారెడ్డి, తమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## డిండిలో మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 29: డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమాన్ని నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులతో కలసి డిండి గ్రామంలోని కాలనీలలో పర్యటించారు. గ్రామ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.
సత్వరమే పరిష్కారమయ్యే సమస్యలను అక్కడిక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
ప్రజా సమస్యలు తెలుసుకోవడం, తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.
ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన





పేదలకు అందించడం,ప్రజాక్షేత్రంలో అధికారులను తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.
పేద ప్రజలకు అండగా,ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామంలోని దర్గా వీధిలో నూతనంగా 13లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో వివిధ అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ నాయకులు,మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్న గౌతమ్ రెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగష్టు 29**
మాచర్ల పట్టణంలో 13వ వార్డులో ఏర్పాటు చేసిన మహా గణపతి పూజలో మాచర్ల నియోజకవర్గం యూత్ లీడర్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు స్వామి వారి ప్రసాదాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి కూడా పాల్గొన్నారు.



## వినాయక విగ్రహాల వద్ద అశ్లీల నృత్యాలు చేస్తే చర్యలు.. డీఎస్పీ మహేంద్ర



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఆగష్టు 29:-**
అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం, ములకలచెరువు, తంబళ్లపల్లె మండలాలలో మదనపల్లి డిఎస్పి మహేంద్ర, సీఐవెంకటేశులు,ఎస్సైలు నరసింహుడు, ఉమామహేశ్వర్ రెడ్డి కలిసి శుక్రవారం మండలంలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలను ఆయన పరిశీలించారు. సర్కిల్ పరిధిలో 504 విగ్రహాలు ఉంచారని, ఇందులో భాగంగా ఉత్సవ కమిటీలకు పలు సూచనలు అందజేశారు.
ప్రజలకు ఇబ్బంది లేకుండా, ఎక్కువ శబ్దం లేకుండా పూజలు నిర్వహించుకోవాలన్నారు. నిమజ్జనం జరిపే రోజుల్లో పోలీసులు చెప్పిన మార్గంలో వెళ్లాలన్నారు.
నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీబీనగర్ పెద్ద చెరువును సందర్శించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.29)జనసముద్రం న్యూస్**
బీబీనగర్ పెద్ద చెరువును రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ సందర్శించి,గణేష్ నిమర్జన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నిమర్జన ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డీసీపీలు ఆక్షాన్ష యాదవ్,అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ,ఏసీపీ రాహుల్ రెడ్డి,ట్రాఫిక్ డీసీపీ మనోహర్,ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి,బీబీనగర్ సిఐ ప్రభాకర్ రెడ్డి,ట్రాఫిక్ భువనగిరి సీఐ మధుసూదన్ రెడ్డి,ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.






Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram